ఈనాడు
అమరావతి
గుంటూరు
సోమవారం సెప్టెంబరు 30, 2024

వరద నష్టాలపై ప్రత్యేక ఫిర్యాదు కేంద్రాలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలు, భారీ వరదల వల్ల నష్ట పరిహారానికి సంబంధించి సందేహాలు, ఫిర్యాదులు ఉంటే సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు ప్రత్యేక ఫిర్యాదు కేంద్రాలను నిర్వహించనున్నామని కలెక్టరు ఎస్.నాగలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు కలెక్టరేట్, తెనాలి సబ్ కలెక్టరు కార్యాలయం, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ఎక్కడైనా ఫిర్యాదులు నమోదు చేస్తే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నష్ట పరిహారానికి సంబంధించి నగదును ఈనెల 25వ తేదీ నుంచి బాధితుల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. చాలా మందికి నిధులు జమ య్యాయని.. ఇంకా ఎవరికైనా నష్ట పరిహారం అందకపోతే ప్రత్యేక కేంద్రాల్లో తెలియజేయాలని కోరారు.

మంత్రి లోకేశ్ సమకూర్చిన యంత్రాలతో గడ్డి తొలగిస్తూ..

మంగళగిరి మెరిసేలా..

మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరిలోని పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఐదు గడ్డి తొలగింపు యంత్రాలను ఆయన సొంత నిధులతో కొనుగోలు చేసి వాటి ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చర్యలు చేపట్టారు. దీని కోసం యువకులను ఎంపిక చేసి వారికి తన సొంత నగదును వేతనాలుగా అందిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం వీటిని మంగళగిరి ఘాట్‌రోడ్డులో వినియోగించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేసి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి గృహాలకూ ఉచిత ఇసుక

కలెక్టరేట్(గుంటూరు): గృహ వినియోగదారులకు సోమవారం నుంచి ఉచిత ఇసుక అందుబాటులో ఉంటుందని కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. sand.ap.gov.in పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని నగదు చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారికి ఉచిత ఇసుక ఇస్తారన్నారు. సొంత వాహనం కలిగిన వారికి స్లాట్ ఇస్తున్నామని, స్లాట్‌లోకి వెళ్లి ఇసుక తెచ్చుకోవాలన్నారు. సొంత వాహనం లేని వారికి ప్రభుత్వమే సమకూర్చుతుందన్నారు. వినియోగదారులు రవాణా ఛార్జీలు చెల్లించి తీసుకెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

గంజాయి మత్తు వదిలిద్దాం

- కూటమి పాలనలో కట్టుదిట్టమైన కార్యాచరణ
- విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు.. తగ్గిన కేసులు
- వైకాపా ప్రభుత్వ హయాంలో అంతటా విక్రయాలు.. అఘాయిత్యాలు

ఈనాడు-అమరావతి

- గుంటూరు నగరం ఏటీ అగ్రహారానికి చెందిన ఇంటర్ చదివే ఐదుగురు బాలురు గంజాయికి బానిసలై చోరీలకు అలవాటు పడ్డారు. పదే పదే వారు చోరీలకు పాల్పడుతున్నారని గుర్తించి ఈ మధ్యే నగరంపాలెం పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు.
- వారం కిందట గుంటూరు చుట్టుగుంట పోలీసు ఔట్ పోస్టు వద్ద గంజాయి మత్తులో జోగుతున్న యువకులను పోలీసులు అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో ఏకంగా వారిపైనే తిరగబడి దాడి చేశారు.
- పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన ఓ విద్యార్థికి ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటీ విద్యా సంస్థలో ఇంజినీరింగ్ సీటు వచ్చింది. కానీ ఆ యువకుడు గంజాయికి అలవాటు పడి చదువుకు దూరమై తల్లిదండ్రులకు వేదన మిగిల్చాడు.

వైకాపా ప్రభుత్వ హయాంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఎక్కడ పడితే అక్కడ వాటి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. యువత వాటికి బానిసలుగా మారి ఉజ్వల భవిష్యత్తును చేజేతులా కాలరాసుకున్న ఉదంతాలు అనేకం. నాడు వైకాపా నాయకులు, కార్యకర్తలు దీన్నో వ్యాపారంగా మలచుకున్నారు. మొత్తంగా యువత గంజాయి మత్తులో చిత్తయిపోయింది. కొందరు విద్యార్థులు కళాశాలలకు ఎగనామం పెట్టడంతో తల్లిదండ్రులకు పిల్లల భవిష్యత్తుపై బెంగపట్టుకుంది. ఈ పరిస్థితిని మార్చి అసలు గంజాయి విక్రయాలకు స్థానం లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కీలక నిర్ణయం తీసుకుంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల ఎస్పీలు కళాశాలల వారీగా అవగాహన సదస్సులు పెట్టి..విద్యార్థులను వాటికి దూరంగా ఉండాలని.. లేకపోతే భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరిస్తూ మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గుంటూరు నగర పరిసరాలతోపాటు తాడేపల్లి, చేబ్రోలు మండలాల్లో ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో నరసరావుపేట, సత్తెనపల్లి, మాచర్ల కేంద్రాలుగా ఇంజినీరింగ్, నర్సింగ్ కాలేజీలు ఉండగా, బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల, చెరుకుపల్లి, రేపల్లె ప్రాంతాల్లో విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడ పోలీసులు గట్టి నిఘా పెట్టగా చాలావరకు విక్రేతలు ఈ ప్రాంతాల నుంచి జారుకుంటున్నారు.

గుంటూరులో అప్పట్లో చెలరేగిన ఎమ్మెల్యే తనయుడు

గుంటూరు నగరంలో అయితే అప్పట్లో ఓ ప్రజాప్రతినిధి తనయుడు, వారి సోదరుడి కుమారుడే వాటి విక్రయాలకు సొంతంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని విక్రయాలకు తెరలేపారు. ఇటీవల ఆ మాజీ ప్రజాప్రతినిధి అల్లుడి అనుచరుడు ఈ వ్యవహారంలో పోలీసులకు దొరికిపోయారు. తన పుత్రరత్నం అనేకసార్లు పట్టుబడినా అధికారమే అండగా రాజకీయ పలుకుబడి ఉపయోగించి కేసుల్లేకుండా చేసుకున్నారు.

నాడు సీఎం ఇంటికి సమీపంలోనే గంజాయి లభ్యం

నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి సమీపంలోనే ఓసారి గంజాయి దొరికింది. అంతేకాదు అప్పట్లో మహానాడు రోడ్డులో ఓ అంధ బాలికపై నిందితుడు గంజాయి మత్తులో అఘాయిత్యానికి పాల్పడగా కేకలు పెట్టడంతో నరికి పరారయ్యాడు. కొద్దిరోజుల్లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుని సాయంత్రం వేళ సీతానగరం ఘాట్‌కు రాగా వారిపై గంజాయి బ్యాచ్ దాడి చేసి ఆ యువతిని కాబోయే భర్త కళ్లెదుటే అత్యాచారం చేసి పరారు కావడం అప్పట్లో సంచలనమైంది. ఆకేసులో ఇప్పటికీ ఓ నిందితుడు దొరకలేదు. గుంటూరు నగరం, తుళ్లూరు మండలాల్లో అయితే పాఠశాల విద్యార్థులే గంజాయి పొట్లాలతో దొరికిన ఉదంతాలు ఉన్నాయి. నాటి ప్రభుత్వం ఈ విక్రయాలకు కళ్లెం వేయకపోవడంతో ఊరూరా..గంజాయి గుప్పుమనేది.

విక్రేతలపై ఉక్కుపాదం మోపాలి..

మూడు జిల్లాల ఎస్పీలు గతంలో ఈ విక్రయాలకు పాల్పడిన వారందరినీ పిలిచి వాటి నుంచి బయటపడాలని హెచ్చరించారు. గంజాయితో పట్టుబడితే వారిపై రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించి..నిరంతరం వారి కదలికలపై నిఘా పెట్టడంతో చాలా మంది విక్రేతలు ఇప్పటికే ఆ వ్యవహారాల నుంచి బయటకొచ్చేశారు. అయినా అడపాదడపా ఘటనలు బయటపడుతూనే ఉన్నాయి. విశాఖ ఏజెన్సీ నుంచి బెంగళూరు, చెన్నై తదితర దూర ప్రాంతాలకు వాహనాల్లో తరలిస్తూ గుంటూరు రేంజ్‌లో పలు చోట్ల పోలీసులకు గంజాయి విక్రేతలు చిక్కారు. వైకాపా హయాంలో గంజాయి వ్యాపారం చేసిన వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు? వారు ఎక్కడి నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నారని నిరంతరం ఆరా తీస్తున్నారు. ఇలా విక్రేతలపై గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మత్తును చిత్తు చేసేందుకు మరింత పకడ్బందీ చర్యలు అవసరం. విక్రేతలపై ఉక్కుపాదం మోపాలి. అప్పుడే పూర్తి స్థాయి ఫలితాలు లభిస్తాయి.

గత ఐదేళ్లలో జిల్లాలో ఇలా...

ఏడాది	కేసులు	లభ్యమైన ప్రదేశాలు	అరెస్టులు	గంజాయి స్వాధీనం (కిలోల్లో)	తెరిచిన రౌడీ షీట్లు
2019	58	203	184	1011.00	0
2020	53	185	176	729.20	6
2021	81	241	220	3644.30	3
2022	70	184	173	2261.22	2
2023	91	283	234	409.370	0
2024 (అగస్టు వరకు)	44	210	157	125.251	0

రాయపూడిలో భూమాయ!

- అగ్రిమెంట్ చేసుకున్న భూములు వెబ్‌ల్యాండ్‌లో నమోదు
- ఆ వివరాల ఆధారంగా రిజిస్ట్రేషన్
- రాజధాని భూసమీకరణకు దరఖాస్తు

ఇది 12.06 ఎకరాల వ్యవహారం..

రాజధాని ప్రాంతం రాయపూడిలో నదీపాతంలో ఉన్న ఈ భూమికి అగ్రిమెంట్ రాయించుకున్న ఓ వ్యక్తి వెబ్‌ల్యాండ్‌లో తన పేరు నమోదు చేయించడం... ఆపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం... అనంతరం రాజధాని భూసమీకరణకు దరఖాస్తు చేయడం తాజాగా వెలుగులోకి వచ్చింది. తద్వారా రూ. 30 కోట్ల మేర ప్రయోజనాలు కొట్టేసేందుకు పన్నిన వ్యూహం బట్టబయలైంది. ఈ వ్యవహారం ఇంత చురుగ్గా సాగడానికి తెర వెనుక నడిపించింది నాటి వైకాపా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన ఓ సలహాదారుడు కావడం గమనార్హం.

ఈనాడు - అమరావతి

రాయపూడి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్లు 71, 72, 73, 1-ఎం, 1-12/2బీ2లో ఒక కుటుంబానికి భూమి ఉంది. ఇందులో సీలింగ్‌లో సగం పోగా మిగిలింది ముగ్గురు వారసులకు సంక్రమించింది. ఇందులో ఒక వారసుడికిచ్చిన భూమి మొత్తం సీలింగ్‌లో పోయింది. మిగిలిన ఇద్దరికిచ్చిన దాంట్లో కొంత భాగం సీలింగ్‌లో పోగా మరికొంత మిగిలింది. సీలింగ్‌లో మొత్తం భూమి కోల్పోయిన వ్యక్తి మిగిలిన వారసులకు అనువంశికంగా వచ్చిన భూమికి 2019లో అగ్రిమెంట్ చేసుకున్నారు. తరువాత చక్రం తిప్పి రెవెన్యూ అధికారుల సహకారంతో వెబ్‌ల్యాండ్‌లో తన పేరుతోనే సర్వే నంబర్లు, విస్తీర్ణం రికార్డులకెక్కించి అనంతరం తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ సర్వే నంబర్లలో 12.06 ఎకరాలున్నట్లు చూపించారు. ఆ తరువాత కొంతభాగం మరో మహిళకు విక్రయించినట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేయించారు. రాయపూడిలో భూమి ఉండగా.. దుగ్గిరాల కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించడం గమనార్హం. ఇదంతా 2021లో చోటుచేసుకుంది. దీని వెనక నాటి వైకాపా ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ సలహాదారుడి పాత్ర ఉండడంతో అధికారులు అగమేఘాల మీద వ్యవహారాలను చక్కబెట్టారు.

ప్రకటనకు భిన్నంగా...

రాజధాని ప్రాంతంలో రైతుల నుంచి భూములను తీసుకునే క్రమంలో సీఆర్‌డీఏ 9.1 భూసమీకరణ ప్రకటన ఇచ్చింది. ఆయా గ్రామాల్లో భూసమీకరణ కింద తీసుకునే సర్వే నంబర్లు, విస్తీర్ణాన్ని విస్పష్టంగా ప్రకటించింది. దీనికి భిన్నంగా 2023లో రాయపూడి గ్రామంలోని సర్వే నంబరు 1-12/2బీ2, 1-ఎం, 71, 72, 73లో 12.16 ఎకరాలు భూసమీకరణ కింద తీసుకోవాలని 9.3 కింద సదరు వ్యక్తి దరఖాస్తు ఇచ్చారు. ఇందులో తన తరఫున 4.35 ఎకరాలు, ఈయన నుంచి భూమి కొనుగోలు చేసిన మహిళ తరఫున 7.71 ఎకరాలు తీసుకోవాలని కోరారు. ఈ సర్వే నంబర్లు గతంలో సీఆర్‌డీఏ ఇచ్చిన భూసమీకరణ ప్రకటనలో లేవు. దీంతో అనుమానించిన సీఆర్‌డీఏ అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని గుంటూరు జిల్లా యంత్రాంగాన్ని కోరారు. రెవెన్యూ, సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదిక ఇచ్చారు. అయితే.. భూసమీకరణ కింద ఇచ్చినవారికి ఆ భూమి చెందుతుందా? లేదా? అని స్పష్టత ఇవ్వలేదు. వారికసలు ఆ భూములు ఎలా సంక్రమించాయో పూర్వాపరాలు ఆరా తీయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. దీనిపై గుంటూరు జిల్లా యంత్రాంగం, సీఆర్‌డీఏ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న విషయమై ఉత్కంఠ కొనసాగుతోంది.

అమ్మా.. మేమేం పాపం చేశాం

- ఇద్దరు పిల్లలతో కాలువలోకి దూకిన తల్లి
- నాలుగు నెలల చిన్నారి మృతి
- మిగిలిన ఇద్దరు గల్లంతు

ఆ తల్లి ఇద్దరు ఆడ పిల్లలకు జన్మనిచ్చింది. నవమాసాలు మోసి కని పెంచింది. అల్లారుముద్దుగా చూసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకుంది. వారే తన సర్వస్వం అనుకుంది. ఇంటికి వెలుగుగా భావించింది. పిల్లలతో సంతోషంగా గడుపుతున్న వేళ భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు రేగాయి. క్షణికావేశంలో చేయరాని తప్పు చేసిందా తల్లి. చిన్నారులతో సహా తానూ నీటిలోకి దూకేసింది. 'పాప'ం పసివాళ్లు... నీటిలో పడి ఎలా విలవిల్లాడిపోయారో..! ఊపిరి ఆడక ఎంత ఉక్కిరిబిక్కిరి అయ్యారో...అభం శుభం తెలియని పిల్లలు తల్లిదండ్రుల కోపతాపాలకు ఆగమయ్యారు. ఈ హృదయవిదారకర ఘటన విజయవాడలో చోటుచేసుకుంది.

పోలీసుల వివరాల ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో ముక్కుపచ్చలారని ఇద్దరు పిల్లలతో సహా తల్లి బందరు కాలువలో దూకింది. నాలుగు నెలల చిన్నారి మృతి చెందగా.. మిగిలిన ఇద్దరు గల్లంతయ్యారు. గుంటూరు శారదా కాలనీలో నివాసం ఉంటున్న టి. తిరుపతిరావు రోజువారీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అతనికి భార్య సుధారాణి(23), కుమార్తెలు జాస్వి (18 నెలలు), బ్లేసి (4 నెలలు) ఉన్నారు. శనివారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆదివారం ఉదయం తిరుపతిరావు తన భార్య, పిల్లలతో కలిసి విజయవాడ కృష్ణలంక కళానగర్‌లో ఉంటున్న తన సోదరుడు కోటేశ్వరరావు ఇంటికి వచ్చారు. కృష్ణలంకలో మళ్లీ ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తరువాత తిరుపతిరావు బయటకు వెళ్లగా, సుధారాణి ఇద్దరు చిన్నారులను తీసుకొని స్క్యూబ్రిడ్జి వద్ద చేరుకుంది. ముందు పిల్లలను బందరు కాలువలో పడేసి తానూ దూకేసింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పటమట సీఐ పవన్ కిషోర్ సిబ్బందితో సహా వచ్చి బ్లేసిని వెలికితీశారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గల్లంతైన మిగిలిన ఇద్దరి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రాత్రి వరకు గాలించారు.

- పటమట (విజయవాడ), న్యూస్‌టుడే

కుమార్తె జాస్వితో తల్లి సుధారాణి

గాలింపు చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

నీరు.. నిజమెరుగు!

- అక్రమంగా అమ్మేస్తున్న సిబ్బంది
- శివారు ప్రాంతాలకు ఎద్దడి

తాగునీరు దారి తప్పుతోంది...

జీఎంసీలోని కొంతమంది సిబ్బంది దొంగచాటుగా నీటిని అమ్మేస్తున్నారు.

నగరంలోని విలీన గ్రామాలతోపాటు అనేక శివారు కాలనీల్లో జనానికి నీరందక అవస్థలు పడుతుంటే.. ఎవరికీ పట్టడం లేదు..

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ (గుంటూరు)

తాగునీరు అవసరమైనవారు 4 కిలోలీటర్ల ట్యాంకర్‌కు రూ. 250, 12 కిలోలీటర్ల ట్యాంకర్‌కు రూ. 500 చలానా తీయాలి. అధికారుల అనుమతి తీసుకుని ఆ ట్యాంకర్లలో నీరు నింపుకోవాలి. అదీ రోజుకు రెండు ట్రిప్పులు మాత్రమే. కానీ. . గుంటూరు నగర పాలక సంస్థలోని కొంతమంది సిబ్బంది ప్రజాప్రతినిధుల సిఫార్సులంటూ ఒక్కో ట్యాంకరును రోజుకు తొమ్మిది నుంచి పది ట్రిప్పులు నడుపుతూ అనధికారికంగా నీటి వ్యాపారం చేస్తున్నారు.

★ స్తంభాలగరువు రిజర్వాయరు వద్ద 4 కిలోలీటర్ల ట్యాంకులు 10, 12 కిలోలీటర్ల ట్యాంకులు ఆరింటిని నీటి దందాకు వినియోగిస్తున్నారు. ఇక్కడి నుంచి ప్రైవేటు కట్టడాలకు, హోటళ్లకు, వసతిగృహాలకు అనధికారికంగా సరఫరా చేస్తున్నారు. 4 కిలోలీటర్లకు రూ. వెయ్యి, 12 కిలోలీటర్లకు రూ. 3 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇక్కడి నుంచే రోజుకు రూ. 2 లక్షల దాకా నీటి వ్యాపారం జరుగుతోందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

★ నాజ్ కూడలిలోని ఎల్ఎల్ఆర్, లక్ష్మీపురం హెచ్ఎల్ఆర్ వద్ద కూడా ఈ అనధికార వ్యాపారం జరుగుతోంది. గతంలో కొంతకాలం పాటు ఆపేశారు. తిరిగి ఏఈల స్థాయిలో అనుమతులిచ్చేస్తున్నారు. ఎల్ఎల్ఆర్ వద్ద రూ. 2.50 లక్షలు, హెచ్ఎల్ఆర్ వద్ద రూ. 3.50 లక్షల మేర రోజువారీ వ్యాపారం జరుగుతోంది. కానీ.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

పర్యవేక్షణ ఏదీ?

రిజర్వాయర్ల వద్ద పర్యవేక్షించాల్సిన అధికారులు.. నీటి అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవడం లేదు. అసలు ఈ దందాను ప్రోత్సహిస్తున్నది వారే అన్న ఆరోపణలూ ఉన్నాయి. గతంలో డయల్ యువర్ ట్యాంకర్ పేరుతో చలానా తీసుకుని నీటిని విక్రయించేవారు. రిజర్వాయర్ల వద్ద సిబ్బంది ఏళ్లుగా ఒకేచోట పనిచేస్తుండడం వల్ల అక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు ముడుపులు చేర్చేదీ వీరే. ఎస్ఈ ఇటీవల పలువురు అధికారులను మందలించినా పరిస్థితిలో మార్పు రాలేదు. ఈ అక్రమ వ్యాపారం గురించి రాష్ట్ర పురపాలకశాఖ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి.

ఉద్యోగనగర్‌లో ఓ అపార్టుమెంట్ సంపులో నీరు నింపుతూ...

★ నెల రోజుల నుంచి తాగునీటి ట్యాంకర్లకు అనుమతి పూర్తిగా నిరాకరించినా కిందిస్థాయిలో ఏమాత్రం అమలుకు నోచుకోవడం లేదు. నిత్యం ఒక్కోచోట రెండు వందల ట్రిప్పుల వరకు నీటిని అక్రమంగా విక్రయిస్తున్నారు. దీనివల్ల శివారు ప్రాంతాలకు తగినంతగా నీరు సరఫరా కావడం లేదు.

★ అక్రమాలను అడ్డుకోవడానికి నీటిని నింపే పంపులున్నచోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించినా.. స్తంభాలగరువు రిజర్వాయరు వద్ద అమర్చలేదు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

ప్రతీ ఏఈ పరిధిలో ఒక్క ట్యాంకరుకు మాత్రమే అనుమతి ఉంది. ఒక్కో ట్యాంకరును అయిదారు ట్రిప్పులు నడుపుతున్నారు. మిగిలిన వాటికి చలానా అనుసరించి మాత్రమే నీరు నింపుకొనేందుకు అనుమతిస్తున్నారు. అనధికారికంగా నీటిని తరలించకుండా నిఘా ఉంచేందుకు అన్ని రిజర్వాయర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమన్నాం. అక్రమాలకు పాల్పడుతున్నవారిపై చర్యలు తీసుకుంటాం. - రఫీక్, డీఈ

పట్టభద్రులూ.. ఓటు నమోదు చేసుకోండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఓటరు నమోదు ప్రక్రియకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ మేరకు ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న కె.ఎస్.లక్ష్మణరావు పదవీ కాలం 2025, మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.

రేపటి నుంచి నవంబరు 6 వరకు దరఖాస్తుకు అవకాశం

ఓటర్ల జాబితా షెడ్యూల్ ఇలా..

- ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల.
- 2024, అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరిస్తారు.
- నవంబర్ 23న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితా ప్రకటన.
- నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ.
- డిసెంబర్ 25 నాటికి అభ్యంతరాల పరిష్కారం.
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన.

నమోదు ఎలాగంటే...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు గుంటూరు జిల్లా అధికారి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. గతంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నమోదు చేసుకున్న ఓటు ప్రస్తుతం ఉండదు. వారు కూడా కచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందే. 2021, అక్టోబర్ నాటికి పట్టభద్రులైన వారు ఓటరుగా నమోదయ్యేందుకు అర్హులు. దరఖాస్తులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అందించవచ్చు. లేకుంటే ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి ఫారం18, 19ని నమోదు చేసి ఓటరుగా నమోదయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలి.

అవినీతి ఆరోపణలపై చర్యలేవీ?

- కన్నెత్తి చూడని ప్రణాళిక విభాగం ఉన్నతాధికారులు
- గతంలో పనిచేసిన వారికే తిరిగి పోస్టింగ్‌లు

ఈనాడు-అమరావతి

వైకాపా హయాంలో గుంటూరు నగరంలో ప్రణాళికాధికారుల అవినీతి, అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. డబ్బులిస్తే చాలు ఎలాంటి ఉల్లంఘనలనైనా ఇట్టే ఆమోదించేవారు. వీరు వసూలు చేసిన దానిలో నుంచి కొంత పర్సంటేజీని ఉన్నతాధికారులకు పంపేవారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే కాబోలు కింద స్థాయి యంత్రాంగంపై ఎన్ని అవినీతి, ఆరోపణలు వచ్చినా ప్రణాళికా విభాగం సంచాలకుల కార్యాలయం నుంచి కనీసం విచారణలకు ఆదేశించిన పాపాన పోలేదు.

విజిలెన్స్ సిఫార్సులు తుంగలో తొక్కి.. అనేక భవనాలకు అనుమతులు లేకపోయినా పట్టించుకోలేదని, దీనివల్ల నగరపాలక ఆదాయానికి భారీగా గండి పడిందని వాటిని కూల్చేయాలని గతంలో విజిలెన్స్ ఏసీబీ అధికారుల నివేదికను అనుసరించి వైకాపా ప్రభుత్వం ఆదేశించింది. అయితే వైకాపా నేతల అక్రమ భవనాల జోలికి వెళ్లకుండా కేవలం తెదేపా సానుభూతిపరులకు చెందిన నాలుగైదు నిర్మాణాలను మాత్రమే కూల్చి మమ అనిపించారు. ఆ విజిలెన్స్ కేసుల్లో ఉన్నవారికే తిరిగి ప్రస్తుత డైరెక్టర్ గుంటూరు నగరపాలకలో పోస్టింగ్‌లు ఇవ్వడం గమనార్హం. టీపీవో క్యాడర్‌లో జీతం పొందుతూ ఏసీపీ పోస్టు చేస్తున్న మల్లికార్జునను తిరిగి గుంటూరు ఏసీపీగా బదిలీ చేశారు. గతంలోనే ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చి విజిలెన్స్ కేసులు పెండింగ్ ఉన్నా..అతనిని ఇక్కడకు బదిలీ చేయడంలో ఆంతర్యం ఏమిటో ఉన్నతాధికారులే గుర్తెరగాలి. రేపల్లెలో పనిచేసే బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఒకరిని సీఆర్‌డీఏకు బదిలీచేశారు. సదరు అధికారి గుంటూరులో పనిచేసినప్పుడు టీడీఆర్ బాండ్ల జారీలో నిబంధనలు ధిక్కరించారని గుర్తించారు. ఆ అధికారికి కీలకమైన సీఆర్‌డీఏలో పోస్టింగ్ ఇవ్వడం ప్రశ్నార్థకం కాబోతోంది. అదేవిధంగా రెహ్మాన్, కేవీ సత్యనారాయణలు గతంలో ఇక్కడ పనిచేశారు. తిరిగి వారిని మరోసారి గుంటూరుకు బదిలీచేయడం చర్చనీయాంశమవుతోంది. ఈ బదిలీల వెనక భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

లేఖ మాయంపైనా స్పందించ లేదు.. అంబటి మురళీకృష్ణకు చెందిన గ్రీన్‌గ్రేస్ అపార్టుమెంట్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని..వాటిపై చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులు పంపిన లేఖను టీపీఎస్‌లు రిజ్వానా, హృదయరాజులు ఏకంగా మాయం చేస్తే..కనీసం దానిపై ప్రణాళికా ఉన్నతాధికారులు స్పందించలేదు. మరో అధికారిపై అనేక అవినీతి, ఆరోపణలు వచ్చినా గుంటూరు నుంచి కదిలించకుండా ఉన్నతాధికారులు చక్రం తిప్పడంపై విమర్శలు వచ్చాయి. వైకాపా హయాంలో నగరంలో పనిచేసి సొంత లబ్ధి చూసుకుని కార్పొరేషన్ ఆదాయానికి గండికొట్టిన ప్రతి అధికారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటేనే అనధికారిక, ఉల్లంఘనలతో కూడిన నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుంది.

OPENS TOMORROW
THE SEASON'S MOST AWAITED FESTIVE FASHION EXHIBITION
HI LIFE
EXHIBITION
Fashion | Style | Decor | Luxury
1 & 2 OCT
OVER 150+ OF THE FINEST DESIGNERS
NOVOTEL
VIJAYAWADA VARUN
10 am - 9 pm | Valet Parking | Entry fee Rs.60
NEERU'S

(c) eenadu

వైకాపా హయాంలో సీఎం సహాయ నిధి పక్కదారి

మంత్రి నాదెండ్ల మనోహర్



బాధితుడి కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాన్ని అందిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో సీఎం సహాయ నిధి సొమ్ము దాదాపు రూ.400 కోట్లు పక్కదారి పట్టిందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. తెనాలిలోని కూటమి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం నిధుల కొరత పేరుతో సాయం అందించకుండా బాధిత కుటుంబాలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆయన నాయకత్వంపై ఉన్న అపార నమ్మకంతో ఎంతో మంది దాతలు కదలివచ్చి సీఎం సహాయ నిధికి రూ.400 కోట్ల భారీ ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. అందులో కొంత మొత్తం వరద బాధితులకు అందించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో నిజమైన బాధితులను గుర్తించి సాయం అందించాలని క్యాబినెట్ సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

వైద్య ఖర్చులకు రూ.6 లక్షల సాయం అందజేత

తెనాలి పరిధిలోని చావావారిపాలేనికి చెందిన బొడ్డు కిరణ్‌బాబు చాలా కాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.6 లక్షలు మంజూరు చేశారు. దీనికి సంబంధించిన మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి మనోహర్ ఆదివారం అందజేశారు. వైద్య ఖర్చులు భరించలేని పేదలు తెనాలి కార్యాలయంలో వివరాలు అందిస్తే సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



కలెక్టరేట్ రహదారి

దారులు బాగవుతున్నాయ్!

గత వైకాపా ప్రభుత్వం కనీసం ప్యాచ్ వర్కులకు సైతం నిధులు కేటాయించకపోవడంతో గుంటూరు నగరంలో ఏ ప్రధాన రహదారి చూసినా గుంతలే కనిపించేవి. వాహనదారులు నరకం అనుభవించారు. వీరి కష్టాలు చూడలేక వర్షాకాలంలో ట్రాఫిక్ పోలీసులు పలుమార్లు గుంతల్లో కంకర పోయించేవారు. గత అయిదేళ్లూ ఇదే పరిస్థితి. తెదేపా కూటమి గద్దెనెక్కాక సీఎం చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. గుంటూరు నగరంలో గోతులు పూడ్చడానికి రూ.75 లక్షల నిధులు విడుదలయ్యాయి. వీటితో ప్రస్తుతం పనులు చేస్తున్నారు. రెండు నెలల్లో మొత్తం గుంతల్ని పూడ్చిస్తామని అధికారులు చెబుతున్నారు.

- ఈనాడు గుంటూరు



జిన్నాటవర్ కూడలి..



కార్పొరేషన్ కార్యాలయం ముందు

పెండింగ్ బకాయిలు విడుదల చేయండి: యూటీఎఫ్

మాట్లాడుతున్న కేఎస్ఎస్ ప్రసాద్, పక్కన ఆదిలక్ష్మి, కళాధర్ తదితరులు

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. ఆదివారం యూటీఎఫ్ హాల్‌లో జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, పీఎఫ్ సాధన కోసం పోస్టుల అప్‌గ్రేడేషన్ కోసం యూటీఎఫ్ నుంచి నాలుగు దశల పోరాటం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ దసరా కల్లా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ప్రకటించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కళాధర్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఎంఈవో- 1 పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పాఠశాలల నిర్వహణకు గ్రాంటు విడుదల చేయాలని కోరారు. ఆ సంఘం జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఎండీ దౌలా, జిల్లా కార్యదర్శులు ఆదినారాయణ, సాంబశివరావు, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతుపట్టని వ్యాధులపై పరిశోధనలు అవసరం

జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో అంతుపట్టని వ్యాధులపై పరిశోధనలు ఇంకా చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కొవిడ్ సమయంలో ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడిన వారికి వారికి ఎదురయ్యే అనారోగ్య సమస్యలపై మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవాడ నోవోటెల్‌లో 'లంగ్ మ్యాట్రిక్స్'పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ప్రారంభించిన కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతి పురోభివృద్ధి సాధిస్తోందని, మెడికల్ హబ్‌గా మారనుందని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఆస్పత్రి పల్మనాలజిస్ట్ లోకేష్ గుత్త, ఉదయ్ కిరణ్, క్లస్టర్ హెడ్ సుధాకర్ కంటిపూడి మాట్లాడారు. పల్మనాలజీ, రుమటాలజీ, అంటువ్యాధుల రంగంలో నిపుణులు, సుమారు 400 మంది వైద్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఆ బ్యాంకు తెనాలి శాఖలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం అయింది. నూతన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కె.ఎ.మహేంద్రరావు, జిల్లా అధ్యక్షుడిగా సుంకర శ్రీనివాసన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోనేరు బాలాజీ ప్రసాద్, కోశాధికారిగా దొప్పలపూడి శ్రీనివాస్ వ్యవహరించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. వాణిజ్య బ్యాంకు ఉద్యోగులతో సమానంగా వేతనాలు సాధించాలని, బ్యాంకు నుంచి తీసుకొనే అన్ని రకాల రుణాలకు యాజమాన్యం నూరుశాతం బీమా కల్పించాలని, ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నట్లు చేయాలి, బదిలీలు పాలసీలకు అనుగుణంగా చేయాలి వంటి డిమాండ్లు సాధించాలని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం - మంగళగిరి - గుంటూరు జిల్లా

సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాట ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన మంగళగిరి పట్టణములో టిడ్కో గృహముల వద్ద గల దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లో గల 6 షాపులను ది. 07-10-2024 ఉదయం గం॥ 11-00 లకు సీల్డ్ టెండర్లు - కం- బహిరంగ వేలం పాటను షాపింగ్ కాంప్లెక్స్ నందు నిర్వహించబడును. కావున ఆసక్తిగల వారు పూర్తి వివరములకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించగలరు.

ఇట్లు, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

రైతులు లేకుండా రాజ్యాలు లేవు

అన్నదాతలకు పురుగు మందులు అందిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్ తదితరులు

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే : రైతులు లేకుండా ప్రపంచంలో ఎక్కడా రాజ్యాలు ఉండవని, సాగులో నష్టాలు వచ్చి కొందరు అన్నదాతలు వ్యవసాయం మానేస్తున్నారని ఎస్పీ సతీష్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని పుల్లడిగుంటలో దివంగత మాజీ జడ్పీటీసీ ఉప్పుటూరి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె తనయుడు ప్రవాసాంధ్రుడు రామ్ చౌదరి చినరాములు సేవా ట్రస్ట్ సహకారంతో సమకూర్చిన పశువుల దాణా, ఎరువులు, పురుగు మందుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పలువురు అన్నదాతలకు వీటిని అందజేశారు. టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణ, వట్టిచెరుకూరు సీఐ రామానాయక్, ఉప్పుటూరి చినరాములు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో పవిత్రోత్సవాలు

పూజలో ఈవో గోగినేని లీలాకుమార్, దాతలు, అర్చకులు

పెదకాకాని, న్యూస్‌టుడే : పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈవో గోగినేని లీలాకుమార్, అర్చకులు శైవాగమ ప్రకారం పవిత్రాలతో ప్రదక్షిణలు చేసి సమర్పించారు. తెనాలికి చెందిన దాతలు రెడ్డి నవీన్‌కుమార్, విజయలక్ష్మి దంపతులు, నీలివెల్లి కోటేశ్వరి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య పూజ, అఖండ దీప స్థాపన, పూజ, వాస్తు, శాంతి హోమాలు, బలిహరణ నిర్వహించారు. సాయంత్రం చతుర్వేద పారాయణాలు, గోపూజ, మంత్ర పుష్పం, హారతి విభూతి, కుంకుమ ప్రసాద వితరణ జరిపారు. అక్టోబర్ 1వ తేదీ వరకు ఈ పవిత్రోత్సవాలు కొనసాగుతాయని, అప్పటి వరకు ఆలయంలో రాహు కేతు, ఇతర సేవలు నిలిపివేసినట్లు ఈవో తెలిపారు.

రెండు మండలాల్లో స్వల్ప వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు రెండు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. ఫిరంగిపురం 7.6, మేడికొండూరు 1.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

కొవిడ్ కన్నా ఔషధ నిరోధకతతో అధిక మరణాలు

సీఎంసీ వెల్లూరు ప్రముఖ వైద్యుడు బాలాజీ వీరరాఘవన్

జ్యోతి వెలిగిస్తున్న బాలాజీ వీరరాఘవన్, పక్కన మోహన్‌రాజ్, ఘనశ్యామ్, ప్రభాకర్, కల్యాణ చక్రవర్తి, శిల్పా చౌదరి, హారిక

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: కొవిడ్ రెండేళ్లలో సంభవించిన మరణాలతో పోలిస్తే ఔషధ నిరోధకత వల్ల ఏడాదిలోనే అంతకంటే ఎక్కువ మంది చనిపోతున్నారని సీఎంసీ వెల్లూరుకు చెందిన ప్రముఖ వైద్యుడు బాలాజీ వీరరాఘవన్ ఆవేదన వ్యక్తం చేశారు. క్రిటికల్ కేర్, ఇన్‌ఫెక్షియస్ వ్యాధులపై గుంటూరులో ప్రాంతీయ వైద్య విద్య కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. బాలాజీ వీరరాఘవన్ మాట్లాడుతూ మందులను కూడా తట్టుకునే బ్యాక్టీరియా వల్ల వ్యక్తి చనిపోయినా.. అదుపు చేయలేని జబ్బు వల్ల చనిపోయాడని వారి కుటుంబీకులు భ్రమ పడుతున్నారన్నారు. దీనికి కారణం యాంటీబయాటిక్స్‌ని తట్టుకుని నిలబడే మొండి బ్యాక్టీరియా బలపడుతూ ఉండడమేనన్నారు. తక్షణం తగిన చర్యలు చేపట్టకపోతే ఏటా మరణాలు ఇంకా పెరిగిపోతాయన్నారు. మృతుల్లో ఐసీయూలో రోగులు, నవజాత శిశువులే అధికంగా ఉన్నారన్నారు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగం, అతి వినియోగం ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతాయన్నారు.

వైద్యుల సిఫార్సు లేకుండానే

జలుబు లాంటి వైరస్‌లకు కూడా తరచూ వీటిని ఇస్తున్నారన్నారు. వైద్యుల సిఫార్సు లేకుండానే మందుల దుకాణాల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇలా విచక్షణారహిత వినియోగం వల్ల ప్రజలు అటు ఆరోగ్యాన్ని పాడుచేసుకోవడమే కాకుండా.. ఆర్థికంగానూ నష్టపోతున్నారన్నారు. యాంటీబయాటిక్స్ ఉత్పత్తి, వినియోగం ఎక్కువగా ఉన్న చైనా దేశం నుంచి కోళ్ల మేతను మన దేశంలో ఎక్కువగా వాడుతున్నారన్నారు. ఫలితంగా కోళ్ల విసర్జితాల ద్వారా ఈ యాంటీబయాటిక్ అవశేషాలు భారీగా పర్యావరణంలోకి చేరుతున్నాయన్నారు. తిరిగి అవి మనుషుల్లోకి ప్రవేశించి చికిత్సకు లొంగని మొండి సూక్ష్మజీవుల పుట్టుకకు కారణమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సదస్సు నిర్వాహక కమిటీ కన్వీనర్ కల్యాణ చక్రవర్తి, కార్యదర్శులు శిల్పా చౌదరి, రామకృష్ణ ప్రసాద్, నీరెన్ రావెల, పరిశీలకులు కృష్ణమూర్తి, మోహన్‌రాజ్, ఘనశ్యామ్, వైవీఎస్ ప్రభాకర్, హరిక, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్యులు, విద్యార్థి వైద్యులు పాల్గొన్నారు.

మూడు రకాల కొత్త యాంటీబయాటిక్స్

బ్యాక్టీరియాను అంతం చేయడమే లక్ష్యంగా మూడు రకాల కొత్త యాంటీబయాటిక్స్ మన దేశంలో అందుబాటులోకి వస్తున్నాయని ప్రముఖ వైద్యుడు బాలాజీ వీరరాఘవన్ తెలిపారు. ఇందులో ఒకటి ఆదివారమే విడుదలైందన్నారు. మిగిలిన రెండు ఏడాది లోపు అందుబాటులోకి రానున్నాయన్నారు. రోగికి అత్యవసరమైతే కేంద్రం ప్రత్యేక అనుమతితో వీటిని కూడా వాడుకోవచ్చన్నారు.

చంపుతానని బెదిరించిన యువకుడిపై కేసు

తాడికొండ, న్యూస్‌టుడే : వివాహం చేసుకుంటానని నమ్మించి వివాహితకు దగ్గరయ్యాడు. ఈ క్రమంలో బంగారం, నగదు తీసుకున్నాడు. పెళ్లి చేసుకోవాలని మహిళ నిలదీయడంతో ఆమెతో పాటు తన పిల్లలను చంపుతానని బెదిరించిన యువకుడిపై కేసు నమోదు చేసిన ఘటన తాడికొండలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. తాడికొండ మండలం ఫణిదరం గ్రామానికి చెందిన తాడవాతి నవీన్ కుమార్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళ వద్ద రూ.34,50,000 లక్షల నగదు, బంగారు వస్తువులు తీసుకొని మోసం చేశాడు. ఆమె భర్త వివాహం జరిగిన కొద్ది కాలానికి మృతి చెందారు. వీరికి ఇద్దరు పిల్లలు. ఈ క్రమంలో నవీన్ కుమార్ పెళ్లి చేసుకుంటాననే సాకుతో ఆమెకు శారీరకంగా దగ్గరయ్యాడు. ఆమె వద్ద నుంచి క్రమంగా రూ.34,50,000 నగదును, బంగారు నగలు, ఉంగరాలు, చెవి కమ్మలు, మంగళ సూత్రాలతో సహా తీసుకున్నాడు. ఆమె వివాహం గురించి అడుగ్గా మాట దాటేస్తూ కాలయాపన చేయసాగాడు. పెళ్లి చేసుకోవాలని ఆమె ఒత్తిడి చేయడంతో తన ఇద్దరు పిల్లల్ని చంపేస్తానని బెదిరించాడు. దీంతో ఆమె తన పిల్లల రక్షణ కల్పించాలని తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, రిటైల్ ధర - 143, చికెన్ విత్‌స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -116 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

పంచాయతీల ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యం



కాకుమాను మండలంలో చేయనున్న కార్యక్రమాల గురించి వివరిస్తున్న ఎంపీడీవో కీర్తి

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల పరిధిలోని ఆస్తుల పరిరక్షణకు అధికారులు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం రిసోర్స్‌పర్సన్ బొంతా సుబ్బారావు అన్నారు. మూడు రోజులుగా జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ 2024-25పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి నిర్వహణలో ఎదురయ్యే న్యాయ సంబంధ సమస్యల పరిష్కారంపై సుబ్బారావు వివరించారు. గ్రామాల్లో వీధి దీపాలు, తాగునీటి పథకాల నిర్వహణ గురించి ఈవోఆర్‌డీ నాగానంద్ తెలిపారు. ఎంపీడీవోలు వారి మండలాల్లో చేయనున్న కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో డీపీఆర్సీ జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఎంపీడీవోలు, ఈవోఆర్‌డీలు, డీఎల్‌పీవోలు, రిసోర్స్‌పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిరుద్యోగి మృతి

రాజేష్‌బాబు (పాత చిత్రం)

పొన్నూరు, న్యూస్‌టుడే: రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో చిరు ఉద్యోగి మృతి చెందిన సంఘటన పొన్నూరు పట్టణ పరిధి జీబీసీ రహదారిలో ఆదివారం చోటు చేసుకుంది. అర్బన్ పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. తెనాలి మండల పరిధి సంగం జాగర్లమూడి గ్రామానికి చెందిన జిలపోగుల రాజేష్‌బాబు (32) బాపట్ల మండల పరిధి ఈతేరు గ్రామంలోని నిర్మల గ్యాస్ ఏజెన్సీలో పనిచేస్తున్నారు. ఆయనకు పొన్నూరు పట్టణ పరిధి నిడుబ్రోలుకు చెందిన కరుణతో ఎనిమిదేళ్ల కింద వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆదివారం విధులు ముగించుకుని ఆటోలో పొన్నూరుకు బయలుదేరారు. శాంతినగర్ అడ్డరోడ్డు వద్దకు రాగానే ఆటోను బాపట్ల వైపు వెళుతున్న మరో ఆటో వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన ఆటో ఆగకుండా వెళ్లిపోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పొన్నూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ రవి కిరణ్ తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రీలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 90632 90864.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరు:- మాధవి గ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

BAPATLA

చీరాల, హరిప్రసాద్‌నగర్, రైల్వే స్టేషన్ దగ్గరలో అన్ని సదుపాయలు, ఇళ్ళు ఉన్న మంచి కాలనీలో 8 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకానికి కలదు. Ph:9618306469.

GENERAL

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్లలో పంచాయతీ ఆఫీసు ఎదురు లైను ఇళ్ళు మధ్యలో 450 గజాల స్థలం మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. 75699 85166.

దసరా ఆఫర్ రిజిస్ట్రేషన్ ఫ్రీ గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్ల నందు 400 చ॥గ॥ ఉత్తరం పడమర కార్నర్ ప్లాట్, 200 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ డీటీసీపీ అప్రూవల్ కలిగిన ప్లాట్ అమ్మకం. 95157 14607.

TO LET

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 3/2 జైన్ టెంపుల్ ప్రక్కన నార్త్‌ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 94407 68104.

JOBS

REQUIREMENT: Billing cashier for Restaurant Exp: 1 to 3 yrs Qualification: Any Degree + computer knowledge. 63036 36898.

Wanted Junior Accountants (Male Only) to work in a reputed construction Company in Guntur. Q: B.Com/ MBA with MS Office & Tally experience: 83284 41444.

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, Auto CAD, 3DS Max, Revit, Catia, Spoken English. Ph: 82971 81899.

Wanted Accountant (F) well knowledge of accounting in Computers (MS Word, MS Excel etc) Note: Min Exp: 2 Years/ Salary: 20,000/- Timings: 10AM - 7.30 PM. ✆: 77028 34555.

టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal-INC 40 వేలు. వ: 30-65 Q:10th +. రిటైర్డ్ వ్యాపారస్తులు, ఇన్సూరెన్స్ ఏజంట్స్, మార్కెటింగ్. ✆ 99666 34511.

హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూమ్, ఫుడ్ బస్ పాస్ ఫ్రీ. శాలరీ: 16000-25000. Ph: 9550110629, 8466882075.

ప్రముఖ చిల్లీస్ ఎక్స్‌పోర్ట్ సంస్థ నందు పనిచేయుటకు 3 సం॥ల అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. 90147 42663, 77806 68407.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి. భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

D.T.P./ గ్రాఫిక్ డిజైనర్స్ హైదరాబాద్, గుంటూరు, విజయవాడలలో పనిచేయుటకు డిగ్రీ, ఇన్‌డిజైన్, ఫోటోషాప్, తెలుగు యాపిల్ కీబోర్డ్‌పై అనుభవం ఉన్నవారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ గుంటూరు నందు పనిచేయుటకు మేనేజర్ (exp.2సం॥), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F, exp.1సం॥), మెకానిక్స్ (గుంటూరు, చిలకలూరిపేట, పొన్నూరు) కావలెను. ✆ 83416 22655, 81430 08501.

గుంటూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ మరియు రిసెప్షన్ లిస్ట్, రూమ్ సర్వీస్ బాయ్స్, వాచ్‌మెన్ కావలెను. సంప్ర: ✆ 97011 71116.

విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త! అదనపు ఆదాయం కొరకు గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థలో కలసి పనిచేయుటకు 50 సం॥ పైబడి 10th పాస్ అయిన వారు కావలెను. ✆ 81210 09396.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-

3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/-

3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి:

8008510541

91.9 FM Vijayawada

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008538017

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589, 91549 76437

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

సీఎం నిర్ణయం అభినందనీయం

AP కల్లు గీత కార్మిక సంక్షేమ సంఘం
Thankyou CM sir
ప్రదర్శనలో గీత కార్మికులు, గౌడ సంఘీయులు

దుగ్గిరాల : మద్యం దుకాణాల్లో కల్లుగీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని కార్మికులు అన్నారు. ఆదివారం దుగ్గిరాలలో గీత కార్మికులు, గౌడ సంఘీయులు ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు, లోకేశ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అంబేడ్కర్, జాషువా విగ్రహాలకు పూలమాలలు వేశారు.

బీసీలకు ప్రాధాన్యం హర్షణీయం

అబద్దయ్య, పార్థసారథిని సత్కరించిన తెదేపా బీసీ సెల్ నాయకులు

మంగళగిరి, న్యూస్‌టుడే : నామినేటెడ్ పదవుల్లో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ బీసీలకు ప్రాధాన్యం కల్పించారని పద్మశాలీ సాధికార సమితి జిల్లా ప్రతినిధి జొన్నాదుల బాలకృష్ణ అన్నారు. స్థానిక డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన నందం అబద్దయ్య, డైరెక్టర్‌గా ఎంపికైన కందుల నాగార్జున, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తోటా పార్థసారథులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పని చేసి ప్రజలకు సేవలందించాలని కోరారు. కారంపూడి అంకమరావు, కటారి అప్పారావు, కోసూరి రాజశేఖర్, రుద్రు మురళీకృష్ణ, పన్నీరు కృష్ణబాబు, కలవకల్లు వీరరాఘవులు, ఒడిస నరేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో శాంతిహోమం

హోమం వద్ద వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు

మంగళగిరి, న్యూస్‌టుడే : జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా మంగళగిరిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాంతి హోమం జరిపించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీకి నిరసన తెలుపుతూ ప్రాయశ్చిత్త సనాతన ధర్మపరిరక్షణ సంఘీభావ దీక్షకు ఘాట్ రోడ్డులోని శ్రీవారి ఆలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొక్కలు నాటడాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ అలీంబాషా

మంగళగిరి, న్యూస్‌టుడే : పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అలీంబాషా కోరారు. ఆదివారం తెనాలి రోడ్డులోని తాగునీటి పథకం వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగరపాలక సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ప్రతీ ఇంట్లో జరిగే శుభకార్యాలు సందర్భంగా ఆయా నివాసాల వద్ద మొక్కను నాటాలని సూచించారు. నగరపాలక డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాక నేడు

పెదనందిపాడు: స్థానిక లయన్స్ మాంటిస్సోరి పాఠశాలలో సోమవారం ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే రామాంజనేయులు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, కృత్రిమ మేధ సాంకేతిక విద్య కోర్సును ప్రారంభించనున్నట్లు పాఠశాల యాజమాన్యం ఆదివారం తెలిపింది.

బాధ్యతల స్వీకరణ

దుగ్గిరాల, న్యూస్‌టుడే : మండలంలో ప్రసిద్ధమైన కంఠంరాజు కొండూరు మహంకాళి అమ్మవారి ఆలయ ఈవోగా కోగంటి సునీల్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఉండవల్లి దేవాలయాల సమూహం ఈవోగా ఉన్న ఆయన ఇక్కడకు రాగా ఇప్పటి వరకూ పని చేసిన వెంకటరెడ్డి గుంటూరుకు బదిలీ అయ్యారు.

మంత్రి నారా లోకేశ్ 'ప్రజాదర్బార్' నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ 'ప్రజాదర్బార్'ను ఈ నెల 30న నిర్వహించనున్నట్లు తెదేపా నియోజకవర్గ కార్యాలయమైన డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ నుంచి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం ఆరు నుంచి ఏడు గంటల మధ్య జరిగే కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఏడు గంటలలోపు వచ్చిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు.

అరకొర వైద్యం.. సంక్షోభంలో ప్రజారోగ్యం

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు, పెదనందిపాడు

గత ప్రభుత్వం మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండాలని ప్రత్తిపాడులో పీహెచ్‌సీని మంజూరు చేసింది. కానీ భవన నిర్మాణం, పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని కేటాయించలేదు. దీంతో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మొక్కుబడిగా సేవలను అందిస్తున్నారు.

❖ గొట్టిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు వైద్య సేవలు అందించాల్సి ఉంది. కానీ రాత్రి 8 గంటల తర్వాత తాళాలు వేసి వెళ్తున్నారు. రాత్రి పూట అత్యవసర వైద్యం కోసం ప్రత్తిపాడుకు పరుగులు తీయాల్సి ఉంటుందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

❖ వట్టి చెరుకూరు మండలంలో వట్టి చెరుకూరు, కాట్రపాడు, ముట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. కాట్రపాడులో 24 గంటల పాటు వైద్య సేవలు అందించాల్సి ఉంది. కానీ సాయంత్రం ఆరు గంటల తర్వాత తలుపులు మూసి తాళాలు పడుతున్నాయి.

❖ కాకుమానులో 24 గంటల పాటు వైద్య సేవలు అందించాల్సి ఉన్నా, నాలుగు గంటల తర్వాత వైద్యులు, చీకటి పడితే స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఉండరు. అత్యవసర వైద్యం కోసం 25 కిలో మీటర్ల దూరం ఉన్న ప్రత్తిపాడు, పొన్నూరుకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

❖ పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం స్లాబు పాడైపోయి కొద్దిపాటి వర్షం కురిసిన లోపలికి నీరు చేరుతోంది. కొన్నేళ్ల నుంచి ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదు. భవనం లోపల గోడలు పగుళ్లిచ్చి స్లాబులోని ఇనుప చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. రెండేళ్ల క్రితం నూతన భవన నిర్మాణానికి రూ. రెండు కోట్లు మంజూరైనట్లు అప్పటి అధికారులు చెప్పారు. పనులు మాత్రం జరుగలేదు. మూడు నెలల నుంచి ఒక్క వైద్యుడే ఇందులో పని చేస్తున్నారు. ఇక్కడ నియమించిన స్టాఫ్‌నర్స్‌ను గుంటూరు డిప్యూటేషన్‌పై పంపారు.


పెచ్చులూడుతున్న పెదనందిపాడు పీహెచ్‌సీ గోడలు

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజారోగ్యం దెబ్బతింది. జ్వరాలు, విరేచనాలు, వాంతులు ఇతర దీర్ఘకాలిక సమస్యలతో చిన్నారుల నుంచి పెద్దల వరకు తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని, దోమకాటు, క్లోరినేషన్ చేయకుండానే నీటిని కుళాయిలకు సరఫరా చేస్తున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. గ్రామీణుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అరకొర సేవలు అందిస్తున్నాయి. పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమన్వయం చేసుకుని పారిశుద్ధ్యం మెరుగు, దోమల నివారణ తదితర అంశాలపై ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది.

గొట్టిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సేవలు మెరుగు పరుస్తాం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు తప్పక ఉండాలి. 24 గంటల వైద్యశాలల్లో సాయంత్రం 4 గంటల తర్వాత వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలి. పీహెచ్‌సీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి వైద్యులు, ఆరోగ్య సిబ్బందికి తగిన ఆదేశాలిస్తాం. వైద్య, ఆరోగ్య సేవలను మెరుగు పరుస్తాం.

-విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి

రాజధాని ప్రాంత సమస్యలు పరిష్కరించాలి

జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తుళ్లూరు, న్యూస్‌టుడే : రాజధాని గ్రామాల్లో రైతులు, కూలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మందడంలో జరిగిన సభలో పలువురు నాయకులు వివిధ అంశాలపై తీర్మానాలు చేశారు. అమరావతి అభివృద్ధి పనులను ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాజధాని గ్రామాల్లో ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు పనులు కల్పించాలన్నారు. తొలుత గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడ్డం కృష్ణ, ఆంజనేయులు, శ్రీనివాసరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

మాట్లాడుతున్న మిల్లెట్ రాంబాబు, వేదికపై వెంకటేశ్వరరావు

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే : చిరుధాన్యాల్లో అన్ని రకాల పోషక పదార్థాలు మెండుగా ఉంటున్నాయని, వీటిని తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతోందని మిల్లెట్ రాంబాబు అన్నారు. ఆదివారం మండలంలోని కొర్నెపాడులో కర్షక్ సేవా ఫౌండేషన్, రైతునేస్తం ఫౌండేషన్ అధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జొన్నలు, కొర్రలు, అరికలు, ఒరిగలు, సామలు, ఊదలు, అండుకొర్రలు వంటివి చిరు ధాన్యాల కిందకు వస్తాయని, ఇందులో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోపూజ

గోమాత వద్ద భాజపా నాయకులు

మంగళగిరి : స్థానిక పానకాల స్వామి ఘాట్‌రోడ్డులో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో భాజపా కిసాన్ మోర్చా నాయకులు గోమాతకు ఆదివారం పూజలు నిర్వహించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే నేతిలో గత ప్రభుత్వం కల్తీ చేసినందుకు నిరసనగా శాంతియుతంగా గోపూజను చేపట్టారు.

3 నుంచి దసరా ఉత్సవాలు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే : వట్టిచెరుకూరులో అక్టోబర్ 3 నుంచి 12 వరకు బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు దండిబొట్ల కృష్ణశర్మా ఆదివారం తెలిపారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఎట్టకేలకు ఎక్సైజ్ సీఐ పోస్టు భర్తీ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్‌కు సీఐగా వై.అశోక్ కుమార్‌ను సాధారణ బదిలీల్లో భాగంగా ప్రభుత్వం నియమించింది. ప్రత్తిపాడు, పెదనందిపాడు, వట్టిచెరుకూరు మండలాల పరిధిలో ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ ఉండేది. ఇక్కడ సీఐ, ఎస్సైతో పాటు సిబ్బంది ఉండేవారు. గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను విభజించి సెబ్‌ను ఏర్పాటు చేయడంతో ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్‌ను(ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సెబ్ స్టేషన్‌గా మార్చారు. సీఐల కొరత ఉందంటూ ఎస్సై పోస్టును ఇచ్చి ఇన్‌ఛార్జి ఎస్‌హెచ్‌వో బాధ్యతలు అప్పగించారు. పర్యవేక్షణ లోపంతో గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు దుకాణాలు, మద్యం అనధికార విక్రయాలు యథేచ్ఛగా కొనసాగాయి. ఎట్టకేలకు నాలుగేళ్ల తర్వాత ప్రత్తిపాడు స్టేషన్‌కు సీఐ పోస్టు భర్తీ కావడం విశేషం. ప్రస్తుతం ఇన్‌ఛార్జి ఎస్‌హెచ్‌వోగా ఉన్న ఎస్సై మాధవి బదిలీపై వెళ్లనున్నారు.

గేయాలతో ప్రజా చైతన్యం తెచ్చిన రత్తయ్య

మంగళగిరి: సమాజంలోని పలు అంశాలను గేయాల రూపంలో పాడుతూ ప్రజా చైతన్యాన్ని తీసుకొచ్చిన ప్రజానాట్య మండలి కళాకారుడు పారెళ్ల రత్తయ్య లేని లోటు తీరనిదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుతపయ్య, ప్రజానాట్య మండలి నియోజకవర్గ నాయకుడు కంచర్ల కాశయ్య అన్నారు. పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో రత్తయ్య వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

పరిహారం వచ్చె.. ఆనందం తెచ్చె..

రెండో పంట సాగుపై అన్నదాతలు దృష్టి

చిర్రావూరులో వరదనీటిలో కందతోట (పాతచిత్రం)

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు పంటలు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తం అందించి ఆదుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నష్టం జరిగిన కొద్ది రోజుల్లోనే రైతులు ఖాతాలకు పరిహారం జమ చేసింది. దాదాపుగా తాడేపల్లి మండలంలో 900 ఎకరాల్లో వరి పైరు, 225 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టం జరిగింది. ప్రభుత్వం వెంటనే పరిహారాన్ని లెక్కించి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఖాతాలకు పరిహారం జమ చేయడం వల్ల రైతులు కళ్లల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. ఒక్కొక్క అన్నదాతకు తాము వేసిన పంటకు తగ్గట్టుగా పరిహారాన్ని అందించింది. పసుపు, అరటి పంటల వేసిన వారికి ఊరట లభించింది. దీంతో పరిహారం పొందిన వారు ప్రత్యామ్నయ పంటల సాగుపై దృష్టి సారించారు.

అండగా నిలిచింది

వరదల్లో పసుపు పంటకు నష్టం జరిగింది. దీంతో ఆందోళన చెందాను. కొద్ది రోజులకే ప్రభుత్వం జరిగిన నష్టాన్ని అంచనా వేసి రూ.28 వేలు ఖాతాకు జమ చేసింది. ఇంత తొందరగా ఎన్నడూ ఏ ప్రభుత్వమూ పరిహారం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచింది.
-జోజప్ప, రైతు, గుండిమెడ

తొలిసారి సత్వర స్పందన

వరదలు, వర్షాలు కారణంగా అనేకసార్లు పంటలకు నష్టం జరిగింది. ఇదిగో అదిగో అంటూ గత ప్రభుత్వాలు కాలయాపన చేసి చివరికి పరిహారం ఇవ్వకుండా ఉండేవి. ప్రస్తుతం సీఎం చంద్రబాబు జరిగిన నష్టాన్ని అంచనాలు వేయించి పరిహారం ఖాతాలకు జమ చేయడం మునుపు ఎన్నడూ జరగలేదు. **-చిన్నపాములు, రైతు, తాడేపల్లి మండలం**

సీఎం చొరవ అభినందనీయం

ఎకరం పసుపు, అరటి వేశాను. జరిగిన నష్టానికి రూ. 8,400 పరిహారం నా ఖాతాకు వచ్చాయి. ఎవర్ని అడగకుండా, ఎవరి చుట్టూ తిరగకుండా డబ్బులు ఖాతాకు రావడం రైతుకు ఎంతో ఆనందాన్ని మిగిల్చింది. తన వరకు చూస్తే ఎంతకాలం పడుతుందో పరిహారం ఇవ్వడానికి అని ఆందోళన చెందాను. కానీ జరిగిన పక్షం రోజులకే పరిహారమిచ్చారంటే ముఖ్యమంత్రి చొరవ అభినందనీయం. **-మందపాటి బాబురావు, పసుపు రైతు**

387 మందికి కంటి పరీక్షలు

నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : పెదనందిపాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అశోక పాఠశాలలో నర్రా సుబ్బరామయ్య పేరిట దాతలు బాలకృష్ణ, నాగరాజకుమారిల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు స్పందన, దీక్ష 387 మందికి నేత్ర పరీక్షలు చేశారు. 192 మందికి శుక్లాల శస్త్రచికిత్సలు చేసేందుకు నిర్ణయించారు. తొలుత శిబిరాన్ని రోటరీ సహాయ గవర్నర్ మలినేని పెరుమాళ్లు, మహిళా మండలి అధ్యక్షురాలు మహాలక్ష్మమ్మ ప్రారంభించారు.

మెల్లెంపూడి(తాడేపల్లి), న్యూస్‌టుడే : మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో మెల్లెంపూడి తెదేపా నాయకుడు షేక్ నాగుల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.

తాడేపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని కొలనుకొండలో మానవ సేవా సంస్థ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురికి ఆరోగ్య సేవలు అందజేసినట్లు సంస్థ అధ్యక్షుడు వంగర సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని నగరపాలక డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ ప్రారంభించారు. వైద్యులు వంశీ, రవిబాబు, శ్రీకర్, శశిధర్, మాధురి వినోద్, కృష్ణలీల, జయకృష్ణ వైద్య సేవలు అందించారు.

నూతన టెక్నాలజీకి శ్రీకారం

తాడేపల్లి, న్యూస్‌టుడే : క్లౌడ్ డేటాను భద్రపరచడంలో సరికొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టినట్లు కేఎల్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యుడు పువ్వాడ నగేష్ ఆదివారం తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆధార్ డేటా చౌర్యానికి గురైన సమాచారంతో దాని భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. చరవాణుల ప్రవేశంతో ప్రతీది క్లౌడ్ టెక్నాలజీ ద్వారా ఆన్‌లైన్లో భద్రపరచడం అందరికీ అలవాటుగా మారిందన్నారు. ఫోన్‌లో నిక్షిప్తమైన క్లౌడ్ డేటాను అగంతకులు చౌర్యానికి గురి చేసే విధానాన్ని నియంత్రించేందుకు నిర్వహించిన పరిశోధనల్లో విజయం సాధించామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు పందనం

మండలంలోని లేమల్లె పాడులో దోమలు, ఈగల నివారణకు ప్రధాన రహదారులలో గడ్డి సంహారక రసాయన మందులను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఆదివారం పిచికారీ చేశారు. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన కథనానికి సర్పంచి పాతూరి శివపార్వతి స్పందించారు. దోమలు వృద్ధి చెందుతున్న రోడ్లను గుర్తించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.

? కోవెలమూడిలో తాగునీటి పథకంలో భాగమైన మైక్రోవాటర్ ప్లాంట్ నుంచి మంచినీరు గ్రామస్థులకు అందడం లేదు.
-రామారావు, గ్రామస్థుడు

✓ త్వరలోనే గ్రామస్థులకు సురక్షితమైన మైక్రోవాటర్ ప్లాంట్ నీరు అందించబోతున్నాం. వారం రోజుల వ్యవధిలోనే పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. **-జి.వి.సురేష్, పంచాయతీ కార్యదర్శి, -న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు**

?వల్లూరులోని రెడ్డికాలనీ రామమందిరం వెనక వీధిలో ప్రధాన లైను విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు స్పందించి తీగల ఎత్తు పెంచాలి. - శేషరెడ్డి, వల్లూరు

✓ విద్యుత్తు తీగలు పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- సాయి శ్రీనివాస్, ఏఈ, కాకుమాను**
– న్యూస్‌టుడే, వల్లూరు(కాకుమాను)

? వెంకటపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మాణ పనుల కారణంగా విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే కుళాయి తొలగించారు. దీంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉంది.
-లంకా సుధాకర్, గ్రామస్థుడు

✓ త్వరలో నాలుగు నూతన కుళాయిలను ఏర్పాటు చేస్తాం.
-పి.వెంకటేష్, సీఆర్డీఏ డీఈ -న్యూస్‌టుడే, తుళ్లూరు

? తాడికొండ చెంచు కాలనీలో ప్రధాన రహదారిలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. **- సుధీర్ కృష్ణ**

✓ పారిశుద్ధ్య కార్మికులను పంపించి వ్యర్థాలను వెంటనే తొలగిస్తాం. **- కార్యదర్శి, శ్రీనివాసరెడ్డి. -న్యూస్‌టుడే, తాడికొండ**

అమ్మవారి విగ్రహం పునరుద్ధరణ

దుగ్గిరాల: పెదకొండూరు కనకపుట్టలమ్మ అమ్మవారికి నూతనంగా రంగులు వేసి ఆదివారం నుంచి దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఇటీవల వచ్చిన వరదలకు ఆలయం పూర్తిగా మునిగింది. అమ్మవారి విగ్రహం కూడా నీటలోనే ఉండిపోయింది. ఇలా వరదలు వచ్చినప్పుడు విగ్రహం మునిగితే కొద్ది రోజులు దర్శనం ఆపి రంగులు వేసి తర్వాత దర్శనానికి అనుమతి ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. దీని ప్రకారం ప్రస్తుత పాలకవర్గం ఆధ్వర్యంలో దాత ఆళ్ల కిరణ్‌కుమార్ రంగులు వేయించారు.

వ్యాయామంతో ఆరోగ్యం

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రతి రోజు కొంత సమయం వ్యాయామం చేయడంతోనే ఆరోగ్యకరంగా జీవించవచ్చని పురపాలక సంఘం కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి నిడుబ్రోలు పెదన్న చెరువు వరకు 3కె రన్‌ను నిర్వహించారు.

గేదెల దొంగ పోలీసులకు అప్పగింత

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలో దరివాద కొత్తపాలెంనకు చెందిన పాడి రైతులు కొందరు రైలు పట్టాలకు అవతలివైపు గేదెలను కట్టి ఉంచారు. శనివారం అర్ధరాత్రి ఇదే ప్రాంతానికి చెందిన అరవ శ్రీనివాసరెడ్డి గేదెలను ఆటోల్లో ఎక్కిస్తుండగా శబ్దం రావటంతో స్థానికులు అతన్ని పట్టుకుని గ్రామీణ పోలీసులకు అప్పగించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సీఐ గంగాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాసరెడ్డి గత మూడేళ్లుగా దొంగిలించిన గేదెలను పెదనందిపాడు శివారు, చినగంజాం ప్రాంతాల్లో రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం.

నిర్లక్ష్యం... పర్యవేక్షణ లోపం


రోగులకు రక్తపోటు తనిఖీ చేస్తున్న కాపలాదారు

ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల పర్యవేక్షణ లోపంతో స్టాఫ్‌నర్సులు, ఓపీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులకు పొరుగు సేవల కింద కాపలాదారుగా సేవలు అందించాల్సిన వ్యక్తితో ఓపీ రాసి, రక్తపోటు తనిఖీ చేసే పనులు చేయించడం గమనార్హం. దీంతో బాధితులు నివ్వెరపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులైనా వైద్యశాలలో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. **-న్యూస్‌టుడే, ప్రత్తిపాడు**

బాలికను అపహరించిన ఘటనపై కేసు

గుంటూరు, న్యూస్‌టుడే : బాలికను పెళ్లి చేసుకోవాలని అపహరించిన ఘటనపై ఆదివారం కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు ఒక గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక పదో తరగతి చదువుతోంది. కొన్నాళ్లుగా అదే గ్రామానికి చెందిన యువకుడు పెళ్లి చేసుకోవాలని బాలికను ఇబ్బంది పెడుతున్నాడు. ఈ విషయంలో యువకుడ్ని పెద్దలు ఒక్కసారి మందలించారు. ఈ నెల 27న రాత్రి గ్రామంలో కరెంట్ పోయింది. అప్పటి నుంచి బాలిక కనిపించడం లేదని, యువకుడు, అతడి తల్లిదండ్రులు కలిసి బాలికను మాయం చేశారని ఆమె తండ్రి ఫిర్యాదు చేశారు. దీనిపై బాలికను గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. బాలికను బలవంతంగా అపహరించినందుకు గాను యువకుడు, అతడి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

పూజారిపై చేయి చేసుకున్న వ్యక్తిపై...

తాడికొండ: దేవాలయ తాళాలు చేతికివ్వనందుకు పూజారిపై చేయి చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని పొన్నెకల్లులో కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కొండవీటి బాపేశ్వర శర్మ(60) అర్చకుడిగా పని చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన కన్నెబోయిన వెంకయ్య దేవాలయలో పనుల నిమిత్తం తన చేతికి ఆలయ తాళాలు ఇవ్వాలని కోరారు. ఎండోమెంట్ ఈవో అనుమతి లేకుండా తాళాలు ఇవ్వలేనని అర్చకుడు తెలిపారు. మా ఊరిలో గుడి తాళాలు మాకు ఎందుకు ఇవ్వవంటూ వెంకయ్య ఆగ్రహంతో బాపేశ్వర శర్మను దుర్భాషలాడాడు. బెదిరిస్తూ వెంకయ్య తన చేతులతో అతనిపై దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆదివారం తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోజి తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రత్తిపాడుకు చెందిన దారా మంజుల ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల వివరాల మేరకు.. దారా మంజుల వ్యవసాయ కూలీ, భర్త ఏసోబు తాపీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. తమ ఇంటి పక్కన ఉండే ఆమె బావ చిన గురవయ్య, వారి కుటుంబ సభ్యులు ఇళ్లు ఖాళీ చేయాలని ఆరు నెలల నుంచి మంజులను ఇబ్బంది పెడుతున్నారు. పలు రకాలుగా మానసికంగా ఇబ్బందులు, వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో మనస్తాపంతో ఆమె చనిపోవాలని నిర్ణయించుకుని శనివారం ఎలుకల మందు తింది. కుటుంబ సభ్యులు గమనించి ప్రత్తిపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేంద్ర చెప్పారు.

(c) eenadu

కల్తీ నెయ్యి కారకులపై చర్యలు తీసుకోండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు తోటకూర కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఆదివారం నందివెలుగులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు ఎం.నాగేశ్వరరావు, జె.రత్నరాజ్, ఎం.సాంబశివరావు, ఎ.వెంకటేశ్వరరావు, కె.రామస్వామి, కె.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం నేడు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11.30 గంటలకు కౌన్సిల్‌హాలులో నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెనాలి

•తెనాలి •పొన్నూరు

ఇళ్ల పట్టాలు ఇవ్వండి

వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి మనోహర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అనేక సంవత్సరాల నుంచి జంపని కాలువ గట్టుపై ఉంటున్న తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నివాసితులు మంత్రి మనోహర్‌ను కోరారు. ఆయన ఆదివారం పట్టణంలోని రామలింగేశ్వరపేటలో పర్యటించారు. పల్లంగా ఉన్న సీసీ రోడ్డు పైకి చేరిన వాన నీటిలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని ఆయనకు వివరించారు. రాములవారి గుడి వద్ద నుంచి జంపని కాలువకు ఇరువైపులా గోడలు నిర్మించాలని ఆయన్ను కోరారు. ఈ మేరకు అంచనాలు రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం ఆయన 8 నుంచి 13 వార్డులలోని కూటమి నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

అడుగు పడాలంటే...
అడుసు తొక్కాలి

అధ్వానంగా రహదారులు
గత పాలకుల నిర్లక్ష్య ఫలితం

★ **పట్టణ పరిధిలోని 27వ వార్డులో** సిమెంటు రహదారి నిర్మాణ పనులను గత వైకాపా పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత పనులు ప్రారంభించి హడావుడి చేశారు కానీ పూర్తి చేయలేదు.

★ **29వ వార్డులో** సిమెంటు రహదారి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయలేదు. రహదారి పల్లంగా మారడంతో వర్షం కురిసినప్పుడల్లా నీళ్లు చేరి రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వెంకటేశ్వరనగర్‌లో బురదమయంగా..

పొన్నూరు, న్యూస్‌టుడే

పట్టణ పరిధి వెంకటేశ్వరనగర్, బాబాజీ నగర్, సాంబశివనగర్, నిడుబ్రోలు, క్యాబిన్‌పేట, ప్రగడ కోటయ్య కాలనీ, తదితర ప్రాంతాల్లో సిమెంటు రహదారి నిర్మాణ పనులకు నిధులు కేటాయించలేదు. ఆ మార్గాలు చిత్తడిగా మారడంతో రాకపోకలు నిర్వహించడానికి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బురదకు బైక్‌లు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలోని పాలకులు, అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా చూద్దాంలే... చేద్దాంలే అని కాలయాపన చేశారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

29వ వార్డులో నిలిచిన వర్షపు నీరు

హడావుడి చేశారంతే..

పట్టణ పరిధిలోని 17 సచివాలయాల్లోని పుర ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు రూ.3.50 కోట్లు మంజూరు చేశామని వైకాపా నేతలు గొప్పలు చెప్పారు. కొన్ని చోట్ల భూమి పూజలు చేశారు. కానీ పనులు మాత్రం పట్టాలెక్కలేదు. బిల్లులు రావనే భయంతో గుత్తేదారులు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వమైనా చొరవ చూపి రహదారులు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పురపాలక సంఘం డీఈ ఏడుకొండలను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా నిధులు మంజూరు చేశామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

పట్టణం: పొన్నూరు

వార్డులు	: 31
కుటుంబాలు	: 18,005
జనాభా	: 61,500
సీసీ రోడ్లు	: 110 కి.మీ
కచ్చా రహదారులు	: 50 కి.మీ

'రాజకీయ కుట్ర చేస్తే మూల్యం చెల్లించక తప్పదు'

మాట్లాడుతున్న శశిభూషణ్, పాల్గొన్న నాయకులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వం రాజకీయ కుట్రతో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెనాలి డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం పొట్టి శ్రీరాములు సామాజిక భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వర్గీకరణ పేరున మాల, మాదిగలను విడదీయడం అన్యాయమన్నారు. జేఏసీ నేతలు హైకోర్టు న్యాయవాది బి.శశిభూషణ్, కె.రవికుమార్, పి.రమేష్, డి.చెన్నకేశవులు, పి.చైతన్య ప్రసంగించారు. కార్యక్రమంలో పి.విద్యాసాగర్, జి.సురేంద్ర, సునీల్, బుల్లయ్య, ప్రదీప్, కోటేశ్వరరావు, కిరణ్‌కుమార్, అబ్రహం లింకన్, మనోజ్, సమత పాల్గొన్నారు.

Karur Vysya Bank
Smart way to bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
హెచ్.నెం.169-2, జీబీసీ రోడ్, మెయిన్ రోడ్, చింతలపూడి, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006, సెల్: 99084 77711

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 8(6) అనుబంధంతో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్: **(01): (అకౌంట్ నెం.4824753000000092):** శ్రీమతి యరసాని దేవకి దేవి, భర్త: శ్రీ వై.సత్యనారాయణ, డి.నెం.24-3-13/1, తెలగపాలెం, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124. హామీదారుడు (02): శ్రీ యరసాని సత్యనారాయణ, తండ్రి: శ్రీ వై.చలపతిరావు, డి.నెం.24-3-13/1, తెలగపాలెం, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522124 తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీత మరియు హామీదారు బకాయి పడిన మొత్తం **తేది.28.08.2024 నాటికి రూ.10,73,217.18 పైII** (అక్షరాల పది లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల పదిహేడు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే) మరియు జమకూడు వడ్డీ + ఖర్చులు వసూలు నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ కు తనఖా చెయ్యబడి అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను "అక్కడ ఏమి ఉన్నదో అది, అక్కడ ఏమి ఉన్నదో అలాగే మరియు అక్కడ ఏమి వున్నా అదే" అనే పద్ధతి మీద **తేది.06.11.2024** న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరములు
షెడ్యూల్-ఎ: (తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు శ్రీమతి యరసాని దేవకి దేవి గారి పేరున ఉన్న ఆస్తి)
రిజర్వు ధర: రూ.48,10,000/-, ధరావత్తు: రూ.4,81,000/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-
గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, పొన్నూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, నిడుబ్రోలు పంచాయితీ మరియు గ్రామం ఏరియా, నేతాజి నగర్, రాజారావు హాస్పటల్ రోడ్, బ్లాక్ నెం.14, వార్డు నెం.6, నమీప డోర్ నెం.14-4-30/6సి, ఆర్.ఎస్.నెం.62/6 లోని 110 చ॥గ॥లు విస్తీర్ణంలో గల స్థలము మరియు అందుగల ఆర్‌సీసీ రూఫ్ భవనము అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా. హద్దులు: **తూర్పు:** దెందులూరి వెంకటేశ్వరరావు ఇతరులకు అమ్మిన స్థలం, **దక్షిణం:** వెలగ ప్రమీల గారి స్థలము, **పడమర:** వెలగ కృష్ణమోహన్ గారి స్థలము, **ఉత్తరం:** 20' వెడల్పు మున్సిపల్ రోడ్.
విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు బ్యాంక్ వారి / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ : **www.kvb.co.in/Property Under Auction** మరియు సర్వీస్ ప్రొవైడర్ **M/s 4Closure(bankauctions.in)**, హైదరాబాద్ వెబ్ పోర్టల్ **https://www.bankauctions.in** నందు చూడగలరు.
సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 8(6) అనుబంధం క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన
ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వేలము తేదీకి ముందుగా పైన పేర్కొనబడిన మొత్తమును ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయములతో కలిపి చెల్లించవలసినదిగా ఈ నోటీసును ప్రకటించినారు. లేని పక్షములో ఆస్తి వేలము వేయబడును / అమ్మబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉన్నచో అవి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుకొనబడును.
తేది : 27.09.2024
ప్రదేశం : చింతలపూడి
సం/- అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ లి.,

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? నిడుబ్రోలు ఎస్టీ కాలనీలో మున్సిపల్ కుళాయికి వాల్వు లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది.

-ఎన్.డేవిడ్, నిడుబ్రోలు

✓ వాల్వు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటాం.

- అపర్ణ, సహాయ ఇంజినీర్

? పాత పొన్నూరులో రెండు రోజుల నుంచి చెత్త తొలగించ లేదు. దుర్వాసన వస్తుంది.

- కె.ప్రసన్న, పాత పొన్నూరు.

✓ ఎప్పటికప్పుడు చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి

స్పందనకు వందనం

పూడిక తీత..

విద్యానగర్ మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. 'మేమున్నాం...మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ప్రజారోగ్యశాఖాధికారులు ఈ చర్యలు తీసుకున్నారు.

-పొన్నూరు, న్యూస్‌టుడే

వరద బాధితులకు సాయం అభినందనీయం

మానవత సేవా సంస్థ సభ్యులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: లంక గ్రామాల్లోని 1,250 వరద బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు విరాళం అందజేసిన సంస్థ సభ్యులు అభినందనీయులని మానవత సేవా సంస్థ ప్రాంతీయ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ కోసం భవనం నిర్మించే ప్రయత్నం చేద్దామన్నారు. ఆ సంస్థ ఛైర్మన్ కొలసాని రాంచంద్, వైద్యులు భీమవరపు సాంబిరెడ్డి, కార్యనిర్వాహకవర్గ అధ్యక్షుడు ఓంకార్ ప్రసాద్ భవిష్యత్తు ప్రణాళిక వివరించారు. సంస్థ ద్వారా కూరపాటి రవీంద్రనాథ్, కల్యాణి దంపతులు ఇంటర్ చదివే తుళ్లూరి తేజస్వనికి రూ.10వేలు, రెండో సంవత్సరం డిగ్రీ విద్యార్థి వి.జనార్దనరావుకు అన్నాబత్తుని శ్రీధర్ రూ.12 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తొలుత సంస్థ సభ్యులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు.

పంట నష్ట పరిహారం అందించాలి

హాజరైన నాయకులు

పొన్నూరు, న్యూస్‌టుడే: వరద వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్ట పరిహారం అందించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం పొన్నూరు కార్యాలయంలో నిర్వహించిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుకను అందుబాటులోకి తెచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్ నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రజాదర్బార్‌ను సోమవారం నిర్వహించనున్నట్లు తెదేపా నియోజకవర్గ కార్యాలయమైన డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ నుంచి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం ఆరు నుంచి ఏడు గంటల మధ్య జరిగే కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటారు.

గొయ్యి పూడ్చారు

ఈనాడు స్పందన

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి 26వ వార్డులోని ప్రధాన మురుగుకాలువపై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేదీన 'ఈనాడు'లో 'గొయ్యి...ప్రమాదకరంగా మారి' శీర్షికతో కథనం ప్రచురితమైంది. పురపాలక సంఘ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం

3కె రన్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రతి రోజు కొంత సమయం వ్యాయామం చేయడంతోనే ఆరోగ్యకరంగా జీవించవచ్చని పుర పాలక సంఘం కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి నిడుబ్రోలు పెదన్న చెరువు వరకు 3కె రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామంతో మరింత ఉత్సాహంగా దైనందిన కార్యక్రమాలు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగికి గుండెపోటు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ ఉద్యోగికి గుండెపోటు రావడంతో సిబ్బంది అప్రమత్తమై ఆసుపత్రికి తీసుకెళ్లడంతో ప్రాణాపాయం తప్పిన ఘటన తెనాలిలో చోటు చేసుకుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయ మెప్మా విభాగ సిటీ మిషన్ మేనేజర్ వీపూరి మాధవరావు విధి నిర్వహణలో భాగంగా శనివారం పెదరావూరు జగనన్న లేఔట్‌లో నిర్వహించిన ఇళ్ల స్థలాల లబ్ధిదారుల సమావేశంలో పాల్గొన్నారు. కొద్దిసేపటికి ఆయనకు ఒళ్లంతా చెమటలు పట్టి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన సిబ్బంది షేక్ అహ్మద్, ఇతరులు ఆయనకు సమీపంలోని పెదరావూరు ఏఎన్ఎం వద్ద ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యునికి చూపించగా పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు హృద్రోగ నిపుణుడిని సంప్రదించాలని సూచించారు. ఈ మేరకు విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. అక్కడ శస్త్ర చికిత్స చేసి స్టంట్ వేశారు. ప్రస్తుతం మాధవరావు ఆరోగ్యం నిలకడగా ఉంది.

రాకపోకలు ఎలా 'గండి'..?

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధి మన్నవ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే ఉన్న చెరువుకు గండి పడింది. ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించే రైతులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలికంగా కర్రల వంతెన ఏర్పాటు చేసుకున్నారు. ఎటువంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పొన్నూరు**

అడ్డంగా ఆపేస్తూ.. ఆపదలు తెస్తూ

◆ సర్వీసు రోడ్డులో వాహనాల నిలుపుదల ◆ పట్టించుకోని సిబ్బంది

రహదారికి ఇరువైపులా నిలిపిన బస్సులు

పెదకాకాని, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు శివారు ఓ పెట్రోల్ బంకు ఎదుట ఉన్న జాతీయ రహదారి సర్వీసు రోడ్డు బస్సులు, లారీలకు పార్కింగ్ ప్రదేశంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపుదల చేసి రోజుల తరబడి ఉండటంతో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వాహనాల రాకపోకలను అంచనా వేయలేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో పెట్రోల్ బంకు వెనుక ఉన్న ఖాళీ స్థలంలో రోజువారి అద్దె కట్టి ఈ బస్సులను యజమానులు నిలుపుదల చేశారు. ఈ స్థలాన్ని ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ అద్దెకు తీసుకొని వారి వాయిదాలు కట్టలేని వారి వాహనాలు తీసుకొచ్చి ఇక్కడ పెడుతున్నారు. దీంతో బస్సులను జాతీయ రహదారి సర్వీసు రోడ్డు వెంబడి నిలుపుతున్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో బస్సుల యజమానులు ఒక రోజుకు రూ.100 కట్టాలి. దీన్ని తప్పించుకునేందుకు కొంతమంది రోడ్డునే పార్కింగ్ ప్రదేశంగా మార్చేశారు.

అధికారులు స్పందించాలి.. - శ్రీనివాసరావు, తక్కెళ్లపాడు

నాలుగు రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై పెట్రోల్ బంక్ నుంచి సర్వీసు రోడ్డుపై వచ్చే క్రమంలో బస్సు అడ్డు ఉండటంతో ఆటోనగర్ నుంచి వచ్చే కారును గమనించలేకపోయా. కారు డ్రైవర్ చూసి ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. కానీ ఆ వాహనం వచ్చి నన్ను ఢీకొంది. దీంతో కింద పడి గాయాలపాలయ్యా. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: చిలువూరు రైల్వేస్టేషన్ వద్ద ఈ నెల 27న కేరళ ఎక్స్‌ప్రెస్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్సై ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నిందితుడి అరెస్టు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ నాజర్‌పేటలో ఇటీవల వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన కేసులో నిందితుడు ఎం.నరసింహను అరెస్టు చేసినట్లు ఒకటో పట్టణ పోలీసులు ఆదివారం తెలిపారు.

ఆభరణాల చోరీపై ఫిర్యాదు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: స్థానిక నందుల పేటకు చెందిన మహిళ ఇటీవల హైదరాబాద్ నుంచి తెనాలికి బస్సులో వచ్చారు. ఇంటికొచ్చాక బ్యాగు తెరచి చూడగా అందులోని రూ.1.50 లక్షల విలువైన ఆభరణాలు కనిపించలేదు. ఆమె ఫిర్యాదు మేరకు తెనాలి రెండో పట్టణ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఔషధాల వాడకం తగ్గించుకోవాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: శరీరానికి తగిన వ్యాయామం చేసి, ఆహారపు అలవాట్లు పాటించి షుగర్, బీపీ వంటి జబ్బులకు వాడుతున్న మందులు క్రమంగా తగ్గించుకోవాలని, వైద్యురాలు డి.శారద సూచించారు. ఆమె ఆదివారం బుర్రిపాలెంలోని భవనంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్నారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శ్రీ శారదా సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ శిబిరం ప్రతినెలా చివరి ఆదివారం ఉంటుందని పేర్కొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

వట్టిచెరుకూరు: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మిల్లెట్ రాంబాబు అన్నారు. ఆదివారం కొర్నెపాడులో కర్షక్ సేవా ఫౌండేషన్, రైతునేస్తం ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఆహ్లాదకర ప్రయాణం విషాదాంతం

• ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు, టాటా ఏస్ ఢీ • ఇద్దరు మృతి.. 8 మందికి తీవ్రగాయాలు

చికిత్స పొందుతున్న సౌజన్య

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : అప్పటి వరకు ఆహ్లాదకరంగా సాగిన వారి ప్రయాణంలో విషాదం నెలకొంది. పది నిమిషాల్లో ఇళ్లకు చేరుతామనుకునే లోగా రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరిని మృత్యువు కబళించగా 8 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రేపల్లె పట్టణ పోలీసుల కథనం ప్రకారం మండలంలో పెదఅరవపల్లి గ్రామానికి చెందిన మాతంగి గంగాధర్ (42) పెదనాన్న వర్ధంతి శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారు, కొందరు బంధువులు, కుటుంబ సభ్యులు మొత్తం 10మంది ఆహ్లాదంగా గడిపేందుకు కృష్ణాజిల్లా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌కు గంగాధర్ సొంత టాటాఏస్‌లో వెళ్లి సాయంత్రానికి తిరుగు పయనమయ్యారు. వారి వాహనం పులిగడ్డ పెనుమూడి వారధిపై ప్రయాణిస్తుండగా చీరాల నుంచి మచిలీపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో టాటా ఏస్ స్టీరింగ్ మధ్యలో నలిగి గంగాధర్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన దోనేపూడి రాజేష్ (ఊలుపాలెం), గురవయ్య, అమ్ములు (తండ్రీకూతురు, తెనాలి), శ్యామ్ (20, పెడన, గంగాధర్ మేనల్లుడు), దున్నా శ్రావ్య కల్యాణ్‌బాబు (గంగాధర్ కుమార్తె, అల్లుడు)ను అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శ్యామ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మనోజ్, రత్నకుమారి (గంగాధర్ కుమారుడు, భార్య, కుమార్తె), సౌజన్య (తెనాలి)ను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

వానొస్తే ముంపు

- సుల్తానాబాద్‌లో ప్రజల వెతలు

సుల్తానాబాద్‌లోని కాలనీలో రోడ్డు ఇలా..

గృహాల చుట్టూ నీరే..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అధిక వర్షాల ముంపు నుంచి పట్టణ సుల్తానాబాద్‌లోని పలు కాలనీలు ఇంకా బయట పడలేదు. ఉదాహరణకు స్థానిక ఆశ్రమం సమీపంలోని పాఠశాల మార్గంలో రోడ్డుపై పలు చోట్ల నీరు నిలిచి ఉంది. నివాస గృహాల చుట్టూ కూడా నీరు. మురుగు కాలువల తీరు సరిగ్గా లేక పోవటం వల్ల వానల సమయంలో నిలిచిన నీరు వెలుపలికి వెళ్లటం లేదని, ఈ తీరు వల్ల రాకపోకలకు కూడా ఇబ్బంది పడుతున్నామని, దోమలూ పెరిగాయని స్థానికులు వాపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

Karur Vysya Bank
Smart way to bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
హెచ్.నెం.3-14-59, ఐబీపీ పెట్రోల్ బంక్ ప్రక్కన, 1వ లేన్, మీ సేవా సెంటర్ దగ్గర, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, సెల్: 91004 85063

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 8(6) అనుబంధంతో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్: **(01): (అకౌంట్ నెం.4896777000000241):** శ్రీ తోడేటి రజనీకాంత్, తండ్రి: టి.దావీదు, హెచ్.నెం.4-8-44/6, వార్డు నెం.17, అక్బర్ పేట, బాపట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522101 తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీత మరియు హామీదారు బకాయి పడిన మొత్తం **తేది.05.09.2024 నాటికి రూ.25,55,104.99 పైII** (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై ఐదు వేల నూట నాలుగు రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు జమకూడు వడ్డీ + ఖర్చులు వసూలు నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ కు తనఖా చెయ్యబడి అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను "అక్కడ ఏమి ఉన్నదో అది, అక్కడ ఏమి ఉన్నదో అలాగే మరియు అక్కడ ఏమి వున్నా అదే" అనే పద్ధతి మీద **తేది.06.11.2024** న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరములు
షెడ్యూల్-ఎ: (తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు శ్రీ తోడేటి రజనీకాంత్ గారి పేరున ఉన్న ఆస్తి)
రిజర్వు ధర: రూ.26,00,000/-, ధరావత్తు: రూ.2,60,000/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపాలిటీ, బుడంపాడు, వినాయక గుడి దగ్గర, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లేఔట్ నెం.13/2015 ప్రకారం హెచ్.నెం.319, 321, 322, 323, 326, 327ల మొత్తం హెచ్ నెం.ల భూమి పవనసుత గార్డెన్స్ వెంచర్ అందు బొడంపాడు గ్రామ హెచ్.నెం.319లో ప్లాట్ నెం.28,29,30,31,32(పి),49(పి),50,51,52 & 53ల మొత్తం విస్తీర్ణం 2589.33 చదరపు గజాల స్థలములో గల వృషభాద్రి గ్రాండ్ మరియు గరుడాద్రి గ్రాండ్ అపార్ట్‌మెంట్‌లో గల రెసిడెన్షియల్ ఫ్లాట్. హద్దులు: **తూర్పు:** 40 అ॥లు వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 40 అ॥లు వెడల్పు రోడ్డు, **పడమర:** 40 అ॥లు వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కన్నా నాగరాజు గారి ప్లాట్ నెం.32, 49.
ఫ్లాట్ నెం.101 షెడ్యూల్: పైన తెలిపిన మొత్తము విస్తీర్ణము 2589.33 చ॥గ॥లలో గల వృషభాద్రి గ్రాండ్ మరియు గరుడాద్రి గ్రాండ్ అపార్ట్‌మెంట్ నందు వృషభాద్రి గ్రాండ్‌లో అవిభాజ్యపు వాటా 43 చ॥గ॥లతో సహా 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో కలుపుకొని)తో గల గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం.101. హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** మెట్లు, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై.
విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు బ్యాంక్ వారి / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ : **www.kvb.co.in/Property Under Auction** మరియు సర్వీస్ ప్రొవైడర్ **M/s 4Closure(bankauctions.in)**, హైదరాబాద్ వెబ్ పోర్టల్ **https://www.bankauctions.in** నందు చూడగలరు.
సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 8(6) అనుబంధం క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన
ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వేలము తేదీకి ముందుగా పైన పేర్కొనబడిన మొత్తమును ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయములతో కలిపి చెల్లించవలసినదిగా ఈ నోటీసును ప్రకటించినారు. లేని పక్షములో ఆస్తి వేలము వేయబడును / అమ్మబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉన్నచో అవి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుకొనబడును.
తేది : 27.09.2024
ప్రదేశం : గుంటూరు-పట్టాభిపురం
సం/- అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ లి.,

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
37 సం॥లుగా రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖలలో వివిధ హోదాలలో అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న శుభతరుణంలో హార్థిక శుభాకాంక్షలు... మీ భావి జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ...
శ్రీమతి & శ్రీ విచారపు వెంకట బసవయ్య గారు
GST ఆఫీసర్, పట్నంబజార్ సర్కిల్, గుంటూరు
భార్య: విజయలక్ష్మి
అక్క-బావ: వడమటి పద్మ (లేటు) - సుందరకుమార్, Rtd., IAS, Principal Sec. to Govt.
కుమారుడు-కోడలు: విచారపు భానుకిరణ్-భావన, ఆస్ట్రేలియా; మనుమలు: లేఖన్‌తేజ్, ధార్మిక్‌తేజ్
కుమార్తె-అల్లుడు: నాగుల నాగతేజ-శ్రీకాంత్, ఆస్ట్రేలియా; మనుమరాండ్రు: వేదశ్రీ, చిన్మయి
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

(c) eenadu

గుంటూరు తూర్పు

ఎన్‌టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 44, వంగ 24, బెండ 19, పచ్చిమిర్చి 18, కాకర 24, క్యారెట్ 42, క్యాలీఫ్లవర్ 34, క్యాబేజీ 24, బీర 24, దొండ 34, బంగాళదుంప 38, ఉల్లిపాయలు 45, గోరుచిక్కుళ్లు 37, దోస 26, పొట్ల 29, మునగ 8, పెద్ద చిక్కుళ్లు 36, చామదుంప 38, మునగ రూ.6, గోంగూర 8, తోటకూర 10, కొత్తిమీర 30, బీట్‌రూట్ 32, కీర 34, క్యాప్సికం 64, అల్లం 95, ఫ్రెంచి బీన్స్ 55, సొర 10, అరటి 7,

-న్యూస్‌టుడే, పట్నంబజారు

పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదవ్వండి

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్,న్యూస్‌టుడే: పట్టభద్రులు అందరూ ఓటర్ల నమోదును విజయవంతం చేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గుంటూరు-కృష్ణా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో దగా పడ్డ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి కల్పన జరగాలన్నా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ఎంతో కీలకం. ఏపీ సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షుడు షేక్ జిలాని మాట్లాడుతూ సోమవారం నుంచి ఓటర్ల నమోదు ప్రారంభమై నవంబర్ 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముప్పవరపు భారతి, తెదేపా నాయకులు గోళ్ల ప్రభాకర్, గుడిమెట్ల దయారత్నం, మహంకాళి నరసింహారావు, బాబూరావు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు చేయాలి

ఏబీసీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) కేంద్రంలో ప్రతి రోజూ వంద కుక్కలకు శస్త్రచికిత్సలు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఏటుకూరు రోడ్డులోని ఏబీసీ కేంద్రం, వర్మి కంపోస్ట్ యూనిట్, వెంగళాయపాలెం గోశాలలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి వర్మి కంపోస్ట్ యూనిట్, వెంగళాయపాలెంలో గోశాలను పరిశీలించారు. సీపీ డి.రాంబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, ఎంహెచ్‌వోలు మధుసూదన్, ఆనంద కుమార్, రాంబాబు, డీఈఈ సతీష్, ఏసీపీ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్వీఆర్‌జేసీ కళాశాలలో రూపజ్ఞ-2024

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న గోపాలకృష్ణ తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో నవంబర్ 16న రూపజ్ఞ-2024 పేరుతో జాతీయ స్థాయి ప్రోటోటైప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ వెల్లడించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి ప్రతిభ కలిగిన విద్యార్థులు ప్రోటోటైప్ ఛాలెంజ్ ద్వారా ఆలోచనలు పంచుకోవడానికి తమ కళాశాల వేదిక కావడం ఆనందగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ డైరెక్టర్ రవీంద్ర, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఐటీబీఐ ప్రిన్సిపల్ ఆఫ్ ఇన్వెస్టిగేటర్ చంద్రశేఖర్, కార్తీక పవన్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

? లాలాపేట పెద మసీదు వెనక పసుమర్తివారి వీధిలో మురుగుకాలువపై అడ్డంగా బండరాళ్లు పెట్టారు. దీంతో మురుగు ముందుకు పారడం లేదు.
- మల్లికార్జునరావు, స్థానికుడు

✓ సిబ్బందిని పంపించి బాగు చేయిస్తాం. **-మనోహర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, -నెహ్రూనగర్, న్యూస్‌టుడే**

దుస్తులు, ట్రై సైకిళ్ల పంపిణీ

గుంటూరు సాంస్కృతికం: కొత్తపేట డి.ఎస్. కల్యాణ మండపంలో ఆదివారం డోగిపర్తి సుబ్బారావు జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు జరిగాయి. డోగిపర్తి అనంత సాంబశివరావు, శివమోహనరావు, సుబ్బారావుల ఆధ్వర్యంలో పేదలకు, వరద బాధితులకు దుస్తులు, నిత్యవసరాలను పంపిణీ చేశారు. 20 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు.

సర్వే సమస్యలు కొలిక్కి వచ్చేదెప్పుడు?

నెలల తరబడి దరఖాస్తుల పెండింగ్

నగరపాలక సంస్థ, పట్టాభిపురం, న్యూస్‌టుడే

ఇన్నర్ రింగ్ రోడ్డులో ఖాళీ స్థలం

జేకేసీ కళాశాల రోడ్డుకు చెందిన రామారావు ముత్యాలరెడ్డినగర్‌లో ఉన్న ఖాళీ స్థలాన్ని అమ్మకానికి పెట్టారు. కొనుగోలుదారు సర్వే పత్రం కావాలని అడిగారు. దీంతో ఆయన సర్వే కోసం నగరపాలక సంస్థలో ఏడెనిమిది నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు అతీగతీ లేదు. సకాలంలో ఆయన స్థలం అమ్ముకోలేకపోవడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి.

★ కృష్ణనగర్‌కు చెందిన గోపీకృష్ణ చౌడవరం వద్ద ఉన్న స్థలాన్ని విక్రయించి ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కాలని భావించి గతేడాది మార్చిలోనే సర్వే కోసం దరఖాస్తు చేశారు. ఇచ్చిన గడువు పూర్తయినా సిబ్బంది కొరతతో సర్వే చేయడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఇటీవల స్థలం వద్దకు సర్వేయర్ వెళ్లొచ్చారే తప్ప ప్రక్రియ పూర్తి చేయలేదు.

★ విద్యానగర్‌లో ఒక బిల్డర్ బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి ప్లాను కోసం దరఖాస్తు చేసుకునేందుకు సర్వే ధ్రువపత్రం అవసరమైంది. ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకూ సర్వే పూర్తి కాలేదు.. ధ్రువపత్రం అందలేదు

★ సంగడిగుంటకు చెందిన రాఘవకు ఆర్టీసీ కాలనీలో స్థలం ఉంది. దానిలో ఇల్లు నిర్మించాలని నిర్ణయించుకున్నారు. ప్లాన్ కోసం సర్వే ధ్రువపత్రం అవసరమైంది. తొమ్మిది నెలల క్రితం దరఖాస్తు చేసినా సర్వే పూర్తి కాలేదు.

వివరాలు ఇలా..

మొత్తం సర్వే దరఖాస్తుల పెండింగ్	1400పైగా
జనవరికి ముందు వచ్చిన దరఖాస్తులు	900
డీ.నెంబరు దరఖాస్తులు	80

అవస్థలు పడుతున్న దరఖాస్తుదారులు

అర్జీలు వందల్లో పేరుకుపోవడంతో దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతేడాది నుంచి పట్టణ ప్రణాళిక సర్వే విభాగంలో సర్వేయర్ ఒక్కరే ఉన్నారు. ఎన్నికల సమయంలో పూర్తిగా సర్వే విధులను వదిలేయడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ స్థలాల క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సర్వే ధ్రువపత్రం తప్పనిసరి. స్థలంలో కొత్తగా భవన నిర్మాణం చేసేందుకు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ప్లాను అనుమతి దరఖాస్తు చేసేందుకు కూడా సర్వే ఎండార్స్‌మెంట్ పత్రం అవసరమౌతుంది. దీనికోసం అనేక మంది స్థలాల సర్వేకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దీనికి రూ.2 వేల వరకు ఫీజు చెల్లించాలి. కొన్నిసార్లు గడువు పూర్తయినా సర్వే పూర్తికాకపోవడంతో కట్టిన ఛార్జీలు వృథా అవుతున్నాయి. దీనికి తోడు కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

డీ.నంబర్ల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

నగరంలోని శివారు కాలనీలతో పాటు విలీన గ్రామాలకు సంబంధించి డీ.నెంబర్ల సర్వేను గత ప్రభుత్వం ఆదేశాల మేరకు నిలిపివేశారు. ప్రభుత్వం మారడంతో ఈసమస్యకు పరిష్కారం లభించేలా దృష్టి సారించారు. డీ.నెంబరులో ఉన్న వ్యవసాయేతర భూములను సర్వే చేసేందుకు ఇటీవల అనుమతులు ఇవ్వడంతో వీటికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వీటి సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ఎండార్స్‌మెంట్ ధ్రువపత్రం జారీ చేసేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ఇద్దరు సర్వేయర్లతో పరిష్కారమవుతాయా..?

సర్వే అర్జీలు దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంటున్న అంశంపై ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో జీఎంసీ అధికారులు సర్వేయర్ల నియామకానికి సంబంధించి జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు లేఖలు రాశారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పరిస్థితులు మారడం కొత్తగా వచ్చిన ప్రజాప్రతినిధులపై కూడా ఈ సమస్యలపై ఒత్తిళ్లు పెరుగుతున్న నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నూతనంగా ఇద్దరు సర్వేయర్లు జీఎంసీలో చేరారు. ఇక సర్వే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులు ఆశిస్తున్నారు.

'రౌడీషీటర్లు రాత్రి పూట బయట కనిపిస్తే చర్యలు'

కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రౌడీషీటర్లు రాత్రి 8 గంటల తర్వాత బయట కనిపిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కూడా దొరకకూడదని స్పష్టం చేశారు. ఆదివారం పోలీసు కవాతు మైదానంలో గుంటూరు నగర పరిధిలోని సుమారు 500 మంది రౌడీషీటర్లకు వారి కుటుంబ సభ్యుల ఎదుట కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరం చేసి కేసుల్లో ఉంటే 14 ఏళ్ల వరకు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తే వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. ప్రవర్తన మార్చుకుని సంతోషంగా జీవించాలన్నారు. నిరంతరం నిఘా ఉంటుందని గొడవలకు వెళ్లినా, ప్రేరేపించినా ఊరుకోమన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తమకు తెలియజేస్తే వారికి రక్షణ కల్పిస్తామన్నారు. డీఎస్పీలు అబ్దుల్ అజీజ్, జయరాంప్రసాద్, సీతారామయ్య, సీఐలు శివప్రసాద్, వీరయ్య, సోమయ్య, శ్రీనివాసరావు, మధుసూదనరావు, వంశీధర్, ఎస్సైలు పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికితీతకు కథల పోటీలు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకత, ఊహా శక్తి పెంపొందించేందుకు పాఠశాల విద్యార్థులకు కథల పోటీలు నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులంతా ప్రోత్సహించాలని ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు కేఎస్.లక్ష్మణరావు అన్నారు. ఆదివారం ఏసీ కాలేజీ హాల్‌లో జేవీవీ ఆధ్వర్యంలో కథల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ కె.మోజస్ మాట్లాడుతూ నిర్వాహకులను అభినందించారు. ప్రజాగాయకుడు పీవీ.రమణ మాట్లాడుతూ బాల్యం ఆట, పాటలకు దూరం అవుతున్న తీరు వివరిస్తూ పాడిన పాట విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో బాలసాహిత్య వేత్త హకీమ్ జానీ, ఎస్.ఎస్.సుభాని, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏఎస్.ప్రసాద్, జాన్‌బాబు, బి.ప్రసాద్, జి.వెంకటరావు, బి.శంకర్‌సింగ్, ఆర్.స్వాతి, ఇ.రాధ, టీఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నేడు

నగరపాలకసంస్థ: నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ఉంటుందని కమిషనర్ పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలు అర్జీలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం

పట్నంబజారు: ఆర్టీసీ బస్టాండులో ఈనెల 30వ తేదీన డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని 99592 25421 నంబరుకు ఫోన్ చేసి అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. సకాలంలో బస్సులు రాకపోవటం, బస్సు స్టాపుల్లో బస్సుల్ని నిలుపుదల చేయకపోవటం, ప్రయాణికులు ఎక్కువగా ఉన్న రూట్లల్లో తగినన్ని సర్వీసులు లేకపోవటం తదితర విషయాల్ని అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు.

మురుగు.. ఎప్పటికి తొలగు..?

దర్పణం

రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిపై ఇలా..

నగరంలో రహదారులపై మురుగు తిష్ట వేసి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. వాన పడినప్పుడు సైడు కాలువలు పొంగి మురుగు రోడ్లపైకి చేరుతోంది. కొత్తపేట, బోసుబొమ్మ కూడలి, రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి, గుంటూరువారితోట, రామిరెడ్డితోట, చేనేతకాలనీ, రైలుపేట, డొంకరోడ్డు, అరండల్‌పేట, శ్రీనగర్‌కు వెళ్లే మార్గం తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. మురుగులో రాకపోకలకు నిత్యం నరకం చూస్తున్నామని వాహనచోదకులు, పాదచారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డొంకరోడ్డు తదితర ప్రాంతాల్లో మురుగునీరు కారణంగా అటుగా ట్రాఫిక్‌జామ్ అవుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు దృష్టిసారించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

శ్రీనగర్‌కు వెళ్లే మార్గంలో..

సభ్యులకు సత్కారం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభ్యులుగా నియమితులైన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టర్‌ను ఆదివారం రాష్ట్ర కాపు సంఘం నాయకులు సత్కరించారు. నెహ్రూనగర్‌లోని కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

తాగునీటి వృథాకు అడ్డుకట్ట

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : బుచ్చయ్యతోట 2వ వీధి, జెండాచెట్టు ప్రాంతాలలో వీధి కుళాయిలకు మూతలు లేకపోవడంతో నిత్యం తాగునీరు వృథాగా పోతుంది. దీన్ని గమనించిన స్థానిక 55వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు మేకపోతుల సోమశేఖర్‌గౌడ్ చొరవ తీసుకొని తన సొంత నిధులతో ఆయా కుళాయిలకు మూతలు ఏర్పాటు చేయించారు.

సేవలు అభినందనీయం

శ్రీనివాసరావును సత్కరించిన జనసేన నేత కిలారి రోశయ్య, నాయకులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: జనసేన నాయకుడు దురిశాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, జనసేన నేత కిలారి రోశయ్య అన్నారు. 15 సంవత్సరాల నుంచి ఏటా వినాయక నిమజ్జన వేడుకలకు ఉచితంగా ట్రాక్టర్లు పంపుతున్న శ్రీనివాసరావును ఆదివారం పాత గుంటూరు వినాయక మండపాల కమిటీల ఆధ్వర్యంలో సన్మానించారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రోశయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భాజపా నాయకులు మాగంటి సుధాకర్ యాదవ్, కాపు జేఏసీ ఛైర్మన్ దాసరి రాము, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై గుండె ఆరోగ్యానికి పరీక్షలు

వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న లక్ష్మణస్వామి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుండె ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర ఆరోగ్య పరీక్షలను రాయితీపై చేస్తున్నట్లు శ్రేష్ఠ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ నాగార్జున తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె జబ్బులపై అవగాహన కోసం నిర్వహించిన వాక్‌థాన్‌ను శ్రేష్ఠ హాస్పిటల్స్ ఛైర్మన్ లక్ష్మణస్వామి ఆసుపత్రి వద్ద ఆదివారం ప్రారంభించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ 30-40 ఏళ్ల నుంచి అందరూ కొన్ని ప్రాథమిక పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ప్రజల సౌకర్యార్థం అక్టోబరు 9వ తేదీ వరకు తక్కువ ధరకే ప్రత్యేక వైద్య పరీక్షలు చేస్తున్నామని వివరించారు. ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా ముందుగానే వ్యాధి నిర్ధారణ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సుస్మిత, కార్డియాలజిస్ట్ హేమసుందర్, ఆసపత్రి సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వైద్య పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు 77999 88108 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోండి

మాట్లాడుతున్న రంగారెడ్డి, పక్క విఠల్‌రెడ్డి, శివశంకర్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి కోరారు. ఆదివారం కొత్తపేటలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో వరి పంటతోపాటు మొక్కజొన్న, మినుము, పత్తి తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రత్తిపాడు, తాడికొండ, తెనాలి నియోజకవర్గాలలో బాధితులందరికీ పరిహారం అందలేదన్నారు. సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు శివశంకర్‌రావు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత



బ్యాగ్‌లు, పుస్తకాలు స్వీకరిస్తున్న విద్యార్థి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: బాల బాలికలు విద్యలో ఉన్నత శిఖరాలు పొందటానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య అన్నారు. ఆదివారం గుంటూరులోని ఓ కల్యాణ మండపంలో రజక బాల, బాలికలకు బ్యాగ్‌లు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ హాస్టల్స్ వెల్ఫేర్ అధికారి సుచిత్రాదేవి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వల్లభాపురం వెంకటేశ్వరరావు, కన్వీనర్ నిడుబ్రోలు సాంబశివరావు, విశ్రాంత తహశీల్దార్ శంకర్‌రావు నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, సుబ్బారావు పాల్గొన్నారు.

అలరించిన సినీ సౌరభాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై ఆదివారం రాత్రి మహతి స్వర సుధ ఆధ్వర్యంలో సినీ సౌరభాలు కార్యక్రమం జరిగింది. ఆలయ పాలక మండలి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజ్యలక్ష్మి, అన్నపూర్ణ, ముకుందప్రియ, లక్ష్మి, కృష్ణ, నాగవల్లి, విజయశ్రీ, ప్రద్యుమ్న, వీరయ్య, సాయిబాబా, ఈశ్వరరావు, వేణు గోపాలరావు, వీరరాఘవ, కృష్ణప్రసాద్, రాజశేఖర్‌లు భక్తి చలనచిత్ర గీతాలను ఆలపించారు. కృష్ణప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కె.మదన్‌మోహనరావు పర్యవేక్షించారు.

ఉసురు తీసిన కుటుంబ కలహాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో ఒకరు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన ఇది. లాలాపేట పోలీసుల కథనం ప్రకారం.. ఏటుకూరురోడ్డుకు చెందిన ఉయ్యాల నాగేశ్వరరావు(33)కు, తిరుపతమ్మలకు 2013లో వివాహమైంది. వీరికి ఒక కుమార్తె సంతానం. నాగేశ్వరరావు కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కొద్ది కాలంగా భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నాగేశ్వరరావు తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంగళదాస్‌నగర్‌లో..

కుటుంబ తగాదాల నేపథ్యంలో ఒక వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన ఇది. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం.. మంగళదాస్‌నగర్‌కు చెందిన బడుగు మాణిక్యరావు, ప్రసన్నలు భార్యాభర్తలు. మాణిక్యరావు కూలీ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయన తల్లి జయమ్మ ఇటీవల అనారోగ్యం బారిన పడడంతో వైద్యానికి రూ.5 లక్షలు ఖర్చయ్యాయి. ఇందు కోసం చేసిన అప్పులు తీర్చేందుకు భార్య పేరున ఉన్న ఇల్లు అమ్మాలనుకున్నారు. ఈ విషయంలో భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం ఇంటిలో ఎవరు లేని సమయంలో మాణిక్యరావు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇరువురి ఆత్మహత్య

యువకుడిపై కత్తితో దాడి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : రామిరెడ్డితోటలో ఆదివారం రాత్రి ఓ యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆర్టీసీ కాలనీకి చెందిన ఖాసిం ఓ వ్యాయామశాలలో శిక్షకుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి అతడు సమీపంలోని ఓ ఔషధ దుకాణానికి వెళుతుండగా మంగళదాస్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి మద్యం తాగి ఒక మహిళతో కలసి అటుగా వచ్చాడు. ఈ క్రమంలో ఖాసింకు ఆ వ్యక్తికి మధ్య గొడవ జరిగింది. ఆ వ్యక్తి తన జేబులోని చిన్న కత్తిని తీసి ఖాసింను పొడిచాడు. తప్పించుకోవటానికి యత్నించిన ఖాసిం కంటికి, చేతికి రక్తపు గాయాలయ్యాయి. కొత్తపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుడు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పాత గొడవల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: వృద్ధుడు అదృశ్యంపై ఆదివారం నగరంపాలెం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అంకమ్మనగర్‌కు చెందిన వెంకయ్య ఈ నెల 28న రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాలేదు. కుమారుడు సుధాకర్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మధుసూదనరావు తెలిపారు.

డీఎస్ నగర్‌కు చెందిన యువకుడు..

గుంటూరు నేరవార్తలు : యువకుడు అదృశ్యమైన ఘటనపై ఆదివారం నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..డీఎస్ నగర్‌కు చెందిన పవన్‌కుమార్‌కు కొంతకాలంగా మతిస్థిమితం ఉండడం లేదు. ఈ నెల 15వ తేదీన నగరంపాలెంలోని ఓ ప్రార్థనామందిరానికి వెళ్లి తిరిగిరాలేదని, అప్పటి నుంచి అన్ని చోట్ల వెతికినా కనిపించలేదని సోదరుడు అనిల్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సీఐ మధుసూదనరావు తెలిపారు.

Karur Vysya Bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

డి.నెం.22-4-105, జిన్నా టవర్స్ సెంటర్ దగ్గర, లాలాపేట, గుంటూరు-522003
ఫోన్ నెం.0863-2235399, సెల్ నెం.9949624490, ఈమెయిల్ ఐడి: guntur@kvbmail.com

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్టు 54, 2002) ప్రకారం ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత (01): మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్, ఏకైక ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు: శ్రీ దూపగుంట్ల శ్రీనివాస రావు, ఇంటి నెం.23-1-54, ఫ్రూట్ మార్కెట్ మెయిన్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. ప్రత్యామ్నాయ చిరునామా: మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్, ఏకైక ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు: శ్రీ దూపగుంట్ల శ్రీనివాస రావు, కెవిబి ఎదురుగా, ఇంటి నెం.23-11-98/1, ఏలూరు బజారు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. హామీదారు (02): శ్రీ దూపగుంట్ల నరసింహా రావు, తండ్రి: లేటు శ్రీ రామస్వామి, ఇంటి నెం.12-21-48, దూపగుంట్ల వారి వీధి, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003 వారిని బకాయి సొమ్ము రూ.30,14,083.89 పై (అక్షరాల ముప్పై లక్షల పద్నాలుగు వేల ఎనభై మూడు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) నోటీసు అందిన 60 రోజులలోపుగా చెల్లించవలసినదిగా తేది.09.07.2024న డిమాండు నోటీసు జారీచేయబడినది మరియు తేది.17.07.2024న ఈనాడు మరియు హాన్స్ ఇండియా దినపత్రికలలో ప్రచురించబడినది.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (4) సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను తేది.24.09.2024న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను మొత్తం బకాయి మరియు వడ్డీతో సహా ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి మరియు లోన్ వివరములు దిగువ తెలుపబడినవి.

క్ర సం.	ఋణ స్వభావము	ఖాతా నెంబరు	బకాయి మొత్తం
1)	Secured Over Draft	1403280000000766	31.08.2024 నాటికి రూ.24,74,462.89 పై॥
		మొత్తం బకాయి	రూ.24,74,462.89 పై॥

(అక్షరాల ఇరవై నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల అరవై రెండు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (8) సెక్షన్ 13 లోని నిబంధనలు గమనించవలెను)

షెడ్యూలు-ఎ: (శ్రీ దూపగుంట్ల శ్రీనివాస రావు గారి పేరున గల ఆస్తి): ఆంధ్రప్రదేశ్, గుంటూరు మున్సిపాలిటీ, కొత్తపేట, దూపగుంట్ల వారి వీధి, పాత అసెస్‌మెంట్ నెం.18896, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.77296, క్రొత్త అసెస్‌మెంట్ నెం.1021077296, బ్లాకు నెం.6, రెవెన్యూ వార్డు నెం.27, మున్సిపల్ వార్డు నెం.5, క్రొత్త వార్డు నెం.8, ఇంటి నెం.12-21-46, 12-21-47 & 12-21-48, (డాక్యుమెంట్ ప్రకారం), పాత సర్వే నెం.558, ప్రస్తుత సర్వే నెం.979 వద్ద గల 135.50 చ.గ.లా విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమినకు హద్దులు: తూర్పు: 16 అ.లు వెడల్పు సిసి మున్సిపల్ రోడ్డు, దక్షిణం: టి.వెంకట బాపరావు గారి ఆస్తి, పడమర: కటకం రామమోహనరావు గారి ఆస్తి, ఉత్తరం: దూపగుంట్ల మల్లిఖార్జునరావు గారి ఆస్తి.

షెడ్యూల్-బి: వ్యాపార ప్రాంగణంలో ఉన్న ప్రస్తుత ఆస్తులు మరియు బుక్ డెబ్ట్స్ తనఖా ఆస్తులు.

ప్రదేశం : గుంటూరు
తేది : 24.09.2024

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

నేడు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండులో ఈనెల 30వ తేదీన డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని 99592 25421 నంబరుకు ఫోన్ చేసి అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. సకాలంలో బస్సులు రాకపోవటం, బస్సు స్టాపుల్లో బస్సుల్ని నిలుపుదల చేయకపోవటం, ప్రయాణికులు ఎక్కువగా ఉన్న రూట్లల్లో తగినన్ని సర్వీసులు లేకపోవటం తదితర విషయాల్ని అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు.

గుంటూరు పశ్చిమ

పట్టాభిపురం, న్యూస్‌టుడే:

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో) టమాట 45, వంగ 24, బెండ 19, పచ్చిమిర్చి 18, కాకర 46, క్యారెట్ 38, బీర 46, క్యాబేజి 24, దొండ 29, బంగాళదుంప 38, ఉల్లిపాయలు 45, గోరుచిక్కుళ్లు 37, దోస 26, సొర 22, పొట్లకాయ 29, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 46, బీట్‌రూట్ 28, క్యాప్సికం 60, బీన్స్ 60, కీరదోసకాయ 29, కొత్తిమీర 30, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 50, అల్లం 70, వెల్లుల్లి 320.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

97042 53525, 80085 74897

? ఏటీ అగ్రహారం 8/3లోని వేంకటేశ్వరస్వామి బొమ్మ దగ్గర ఉన్న వీధి దీపం(26-34-33/5) కొన్ని రోజులుగా వెలగడం లేదు. రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడుతున్నాం. మరమ్మతులు చేయించాలి. **-స్థానికులు, ఏటీ అగ్రహారం**

✓ వీధి దీపానికి త్వరలోనే మరమ్మతులు చేయిస్తాం.

- రవికిరణ్, ఏఈ, జీఎంసీ

? చంద్రమౌళీ నగర్ 5వ లైన్ మూడో అడ్డరోడ్డు అపార్ట్‌మెంట్ దగ్గరున్న మురుగు కాలువలో చెత్త నిలిచిపోయింది. దీనివల్ల నీటి పారుదల లేక దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం.

- స్థానికులు, చంద్రమౌళినగర్

✓ సత్వరం మురుగు, చెత్తను తొలగింపజేస్తాం.

- సోమశేఖర్, శానిటరీ సూపర్‌వైజర్, జీఎంసీ

స్పందనకు వందనం

మట్టి గుట్టలు తొలగింపు: ఏటీ అగ్రహారం 4వ లైన్ ఎస్పీ బంగ్లాకు వెళ్లే రహదారులపై వర్షాలకు కొట్టుకొచ్చిన మట్టి గుట్టలతో అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. సమస్యపై 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్ సోమశేఖర్‌కు తెలిపాం. శానిటరీ కార్యదర్శి జుబేరియ పర్వీన్, పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి రహదారిపై మట్టి గుట్టలను తొలగించారు.

మట్టి గుట్టలు తొలగింపు: శాంతినగర్ 7వ లైన్‌లోని బండ్లబజారు ప్రాంతానికి వెళ్లే రోడ్డుపై మట్టి గుట్టలతో అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్ సోమశేఖర్‌కు తెలిపాం. ఆయన 85 సచివాలయ శానిటరీ కార్యదర్శి జుబేరియ పర్వీన్, పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి రహదారిపై మట్టి గుట్టలు తొలగించారు.

కాలువలో పూడికతీత: గాజులవారివీధి, సర్కారువారివీధిలో వర్షాలకు రహదారిపై నీరు నిలిచిపోయింది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్ సోమశేఖర్‌కు తెలిపాం. శానిటరీ కార్యదర్శి సంజయ్ నాయక్, సిబ్బందిని పంపించి కాలువలోని పూడికను తీయించారు.

లీకులు అరికట్టారు: వెంకటరమణ కాలనీ 4వ లైన్‌లో పైపు లైన్ లీకవ్వడంతో రహదారిపై నీరు ప్రవహిస్తోంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా ఏఈ నాగవేణి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన మేస్త్రి కుమార్, సిబ్బందిని పంపించి లీకులు అరికట్టేలా చర్యలు తీసుకున్నారు.- **న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు చేయాలి

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) కేంద్రంలో ప్రతి రోజూ వంద కుక్కలకు శస్త్రచికిత్సలు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఏటుకూరు రోడ్డులోని ఏబీసీ కేంద్రం, వర్మి కంపోస్ట్ యూనిట్, వెంగళాయపాలెం గోశాలలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి వర్మి కంపోస్ట్ యూనిట్, వెంగళాయపాలెంలో గోశాల పరిశీలించారు.

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నేడు

నగరపాలకసంస్థ: నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ఉంటుందని కమిషనర్ పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలు అర్జీలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

సర్వే సమస్యలు కొలిక్కి వచ్చేదెప్పుడు?

నెలల తరబడి దరఖాస్తుల పెండింగ్

నగరపాలక సంస్థ, పట్టాభిపురం, న్యూస్‌టుడే

జేకేసీ కళాశాల రోడ్డుకు చెందిన రామారావు ముత్యాలరెడ్డినగర్‌లో ఉన్న ఖాళీ స్థలాన్ని అమ్మకానికి పెట్టారు. కొనుగోలుదారు సర్వే పత్రం కావాలని అడిగారు. దీంతో ఆయన సర్వే కోసం నగరపాలక సంస్థలో ఏడెనిమిది నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు అతీగతీ లేదు. సకాలంలో ఆయన స్థలం అమ్ముకోలేకపోవడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి.

★ కృష్ణనగర్‌కు చెందిన గోపీకృష్ణ చౌడవరం వద్ద ఉన్న స్థలాన్ని విక్రయించి ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కాలని భావించి గతేడాది మార్చిలోనే సర్వే కోసం దరఖాస్తు చేశారు. ఇచ్చిన గడువు పూర్తయినా సిబ్బంది కొరతతో సర్వే చేయడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఇటీవల స్థలం వద్దకు సర్వేయర్ వెళ్లొచ్చారే తప్ప ప్రక్రియ పూర్తి చేయలేదు.

★ విద్యానగర్‌లో ఒక బిల్డర్ బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి ప్లాను కోసం దరఖాస్తు చేసుకునేందుకు సర్వే ధ్రువపత్రం అవసరమైంది. ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకూ సర్వే పూర్తి కాలేదు.. ధ్రువపత్రం అందలేదు

★ సంగడిగుంటకు చెందిన రాఘవకు ఆర్టీసీ కాలనీలో స్థలం ఉంది. దానిలో ఇల్లు నిర్మించాలని నిర్ణయించుకున్నారు. ప్లాన్ కోసం సర్వే ధ్రువపత్రం అవసరమైంది. తొమ్మిది నెలల క్రితం దరఖాస్తు చేసినా సర్వే పూర్తి కాలేదు.

విజయపురి కాలనీలో ఖాళీ స్థలం

వివరాలు ఇలా..

మొత్తం సర్వే దరఖాస్తుల పెండింగ్ : 1400పైగా

జనవరికి ముందు వచ్చిన దరఖాస్తులు : 900

డీ.నెంబరు దరఖాస్తులు : 80

డీ. నంబర్ల దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి

నగరంలోని శివారు కాలనీలతో పాటు విలీన గ్రామాలకు సంబంధించి డీ.నెంబర్ల సర్వేను గత ప్రభుత్వం ఆదేశాల మేరకు నిలిపివేశారు. ప్రభుత్వం మారడంతో ఈసమస్యకు పరిష్కారం లభించేలా దృష్టి సారించారు. డీ.నెంబరులో ఉన్న వ్యవసాయేతర భూములను సర్వే చేసేందుకు ఇటీవల అనుమతులు ఇవ్వడంతో వీటికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వీటి సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ఎండార్స్‌మెంట్ ధ్రువపత్రం జారీ చేసేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

అవస్థలు పడుతున్న దరఖాస్తుదారులు

అర్జీలు వందల్లో పేరుకుపోవడంతో దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. గతేడాది నుంచి పట్టణ ప్రణాళిక సర్వే విభాగంలో సర్వేయర్ ఒక్కరే ఉన్నారు. ఎన్నికల సమయంలో పూర్తిగా సర్వే విధులను వదిలేశారు. ఖాళీ స్థలాల క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సర్వే ధ్రువపత్రం తప్పనిసరి. స్థలంలో కొత్తగా భవన నిర్మాణం చేసేందుకు పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ప్లాను అనుమతి దరఖాస్తు చేసేందుకు కూడా సర్వే ఎండార్స్‌మెంట్ పత్రం అవసరమౌతుంది. దీనికోసం అనేక మంది స్థలాల సర్వేకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దీనికి రూ.2 వేల వరకు ఫీజు చెల్లించాలి. కొన్నిసార్లు గడువు పూర్తయినా సర్వే పూర్తికాకపోవడంతో కట్టిన ఛార్జీలు వృథా అవుతున్నాయి. దీనికి తోడు కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

ఇద్దరు సర్వేయర్లతో పరిష్కారమవుతాయా..?

సర్వే అర్జీలు దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంటున్న అంశంపై ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో జీఎంసీ అధికారులు సర్వేయర్ల నియామకానికి సంబంధించి జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు లేఖలు రాశారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పరిస్థితులు మారడం కొత్తగా వచ్చిన ప్రజాప్రతినిధులపై కూడా ఈ సమస్యలపై ఒత్తిళ్లు పెరుగుతున్న నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నూతనంగా ఇద్దరు సర్వేయర్లు జీఎంసీలో చేరారు. ఇక సర్వే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులు ఆశిస్తున్నారు.

బారికేడ్లు పెట్టేస్తే ఎలా?

అరండల్‌పేట వంతెన నిత్యం వాహనాలతో కిక్కిరిసిపోతుంది. దీనిని ఆనుకుని అరండల్‌పేట వైపు ఉన్న సర్వీస్ రోడ్డులోకి పోలీసులు రాకపోకలను నిలిపివేస్తున్నారు. అటుగా రైల్వే స్టేషన్ వైపు వెళ్లే వారు అక్కడ వరకు వచ్చాక బారికేడ్లు చూసి విస్తుపోతున్నారు. పోలీసులు అటుగా వెళ్లేందుకు ససేమిరా అనడంతో చేసేదేమీ లేక వాహనాన్ని మలుపు తిప్పి వెనక్కు వెళ్లాల్సిన పరిస్థితి. వంతెనపైకి వెళ్లే వారు సైతం అరండల్‌పేట 2వ లేను నుంచి తిరిగి 3, 4 లేన్ల మీదుగా వంతెన వైపు రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఈ ట్రాఫిక్ ఇబ్బందులకు పరిష్కారం చూపాలని వాహన చోదకులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గోరంట్ల

ప్రభుత్వంపై విశ్వాసంతోనే విరాళాల వెల్లువ

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి వందల కోట్లు విరాళాలుగా అందించడం ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి, దాతల మానవత్వానికి నిదర్శనమని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. గుంటూరులోని మానవత సంస్థ కార్యాలయం నుంచి రూ.లక్ష విలువైన వంట సామగ్రిని రాయపూడి లంక గ్రామ వరద బాధితులకు అందించే వాహనాన్ని ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ వరదల సందర్భంగా పంటలు కోల్పోయిన కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఇప్పటికే రూ.15 లక్షల విరాళాలు సేకరించి వరద బాధితులకు సేవలందించడం అభినందనీయమన్నారు. మానవత సంస్థ ఛైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ వరదల సందర్భంగా నష్టపోయిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ.5 లక్షల విలువ చేసే రాత పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. మానవత సంస్థ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరదల సందర్భంగా మూగజీవాలకు గ్రాసం అందించామని, బాధితులకు నిత్యావసర సరకులు, వంట సామగ్రి పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.సతీష్, రామినేని సత్యనారాయణ, చావా శివాజీ, ఉప్పల సాంబశివరావు, బి.ఎస్.మిత్ర, ఎన్.సాంబశివరావు, టి.ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి పంపుతున్న వాహహన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కొమ్మాలపాటి శ్రీనివాసరావు

ప్రజల్లో ఆరోగ్య చైతన్యం అవసరం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రజల్లో ఆరోగ్య చైతన్యం అవసరమని, జీవితాంతం ఆరోగ్యంగా జీవించడమెలా అన్నదానిపై అవగాహన కలిగించడం ఎంతో ముఖ్యమని ప్రముఖ గుండె నిపుణుడు కారుమూరి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కారుమూరి హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఒకప్పుడు 50, 60 ఏళ్లు దాటితే వచ్చే గుండె సమస్యలు సైతం ఇప్పుడు 20ల్లోనే పలకరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో 30-35 ఏళ్ల వయసు నుంచే చాలా గుండెపోటు కేసులు నమోదవుతున్నాయన్నారు. మన జీవనశైలిలో మార్పులు చేసుకోవడంతో పాటు మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడికి దూరంగా ఉండడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం వంటి మౌలిక అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే గుండె జబ్బులను గుర్తించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న కారుమూరి శ్రీనివాసరెడ్డి

ఆదమరిస్తే.. అంతే సంగతులు!

ప్రమాదకరంగా శిథిల కల్వర్టులు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

నగరంలోని పీకలవాగుపై పలు ప్రాంతాల్లో నిర్మించిన కల్వర్టులు శిథిలావస్థకు చేరాయి. ప్రమాదమని తెలిసినా తప్పని పరిస్థితుల్లో ప్రజలు వాటిపై రాకపోకలు సాగిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం వచ్చిన వర్షాలు, వరదల కారణంగా ఆ ప్రవాహ వేగానికి పీకలవాగుపై పలు ప్రాంతాల్లో ఉన్న కల్వర్టుల రక్షణ గోడలు శిథిలావస్థకు చేరాయి. ప్రమాదకరంగా దర్శనమిస్తున్నా పట్టించుకునేవారే కరవయ్యారని వాహనదారులు, పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ బంగ్లా రోడ్డు నుంచి శివరామ్‌నగర్ వైపు వెళ్లే చోట వాగుపై శిథిలావస్థకు చేరిన కల్వర్టు

ఆకులవారితోట నుంచి బండ్లబజార్‌కు వెళ్లే మార్గంలో కల్వర్టు రక్షణ గోడ దుస్థితి

తెలుగు వెలుగు రోడ్డు నుంచి లలిత ఎన్‌క్లేవ్ వెళ్లేందుకు ఉన్న కల్వర్టుపై రక్షణ గోడలు కూలి..

ఎక్కడెక్కడంటే..

- ఆకులవారితోట నుంచి బండ్లబజారుకు వెళ్లేచోట పీకలవాగుపై ఉన్న కల్వర్టు రక్షణ గోడ కూలిపోయింది.
- పీకల వాగుపై కలెక్టర్ బంగ్లా రోడ్డు నుంచి శివరామ్‌నగర్‌కు వెళ్లే ప్రాంతంలోని కల్వర్టు కొన్నేళ్లుగా శిథిలావస్థకు చేరింది. దీంతో ఇటీవల వర్షాలకు అది మరింత దారుణంగా దెబ్బతింది.
- తెలుగు వెలుగు రోడ్డు నుంచి లలిత ఎన్‌క్లేవ్‌కు వెళ్లే ప్రాంతంలో పీకలవాగు కల్వర్టు కూడా వర్షాలకు రక్షణ గోడలు పూర్తిగా పడిపోయాయి.

భయంభయంగా రాకపోకలు

ఈ కల్వర్టుల వెంబడి నిత్యం వాహనదారులతో పాటు పాదచారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. ఆయా ప్రాంతాల్లో పాఠశాలలు ఉన్నందున కల్వర్టులు దెబ్బ తినడంతో నిత్యం ఈ మార్గంలో వెళ్లే విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించే క్రమంలో అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు పేర్కొంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాలు కావడంతో బతికిపోయామని, పిల్లలు కాలువలో పడిపోతారేమోనని నిత్యం భయపడుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్వర్టుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'రౌడీషీటర్లు రాత్రి 8 తర్వాత బయట కనిపిస్తే చర్యలు'

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రౌడీ షీటర్లు రాత్రి 8 గంటల తర్వాత బయట కనిపిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కూడా దొరకకూడదని స్పష్టం చేశారు. ఆదివారం పోలీసు కవాతు మైదానంలో గుంటూరు నగర పరిధిలోని సుమారు 500 మంది రౌడీషీటర్లకు వారి కుటుంబ సభ్యుల ఎదుట కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరం చేసి కేసుల్లో ఉంటే 14 ఏళ్ల వరకు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తే వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. ప్రవర్తన మార్చుకుని సంతోషంగా జీవించాలన్నారు. నిరంతరం నిఘా ఉంటుందని గొడవలకు వెళ్లినా, ప్రేరేపించినా ఊరుకోమన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తమకు తెలియజేస్తే వారికి రక్షణ కల్పిస్తామన్నారు. డీఎస్పీలు అబ్దుల్ అజీజ్, జయరాంప్రసాద్, సీతారామయ్య, సీఐలు శివప్రసాద్, వీరయ్య, సోమయ్య, శ్రీనివాసరావు, మధుసూదనరావు, వంశీధర్, ఎస్సైలు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీలు, సీఐలు

గుండె జబ్బులపై అవగాహన

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుండె ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర ఆరోగ్య పరీక్షలను రాయితీపై చేస్తున్నట్లు శ్రేష్ఠ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ నాగార్జున తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె జబ్బులపై అవగాహన కోసం నిర్వహించిన వాక్థాన్‌ను శ్రేష్ఠ హాస్పిటల్స్ ఛైర్మన్ లక్ష్మణస్వామి ఆసుపత్రి వద్ద ఆదివారం ప్రారంభించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ 30-40 ఏళ్ల నుంచి అందరూ కొన్ని ప్రాథమిక పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ప్రజల సౌకర్యార్థం అక్టోబరు 9వ తేదీ వరకు తక్కువ ధరకే ప్రత్యేక వైద్య పరీక్షలు చేస్తున్నామని వివరించారు. ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా ముందుగానే వ్యాధి నిర్ధారణ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సుస్మిత, కార్డియాలజిస్ట్ హేమసుందర్, ఆసుపత్రి సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వైద్య పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు 77999 88108 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

వాక్థాన్‌ను ప్రారంభిస్తున్న లక్ష్మణస్వామి

పట్టభద్రుల ఎమ్మెల్సీ వైకాపా అభ్యర్థిగా గౌతమ్‌రెడ్డి

పొన్నూరు, న్యూస్‌టుడే: గుంటూరు, ఉమ్మడి కృష్ణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పునూరు గౌతమ్‌రెడ్డిని వైకాపా అధినేత జగన్ ఎంపిక చేశారని ఆ పార్టీ అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక వైకాపా కార్యాలయంలో గౌతమ్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గౌతమ్‌రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులు కృషిచేయాలన్నారు.

ఆర్వీఆర్‌జేసీ కళాశాలలో రూపజ్ఞ-2024

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో నవంబర్ 16న రూపజ్ఞ-2024 పేరుతో జాతీయ స్థాయి ప్రోటోటైప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ వెల్లడించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి ప్రతిభ కలిగిన విద్యార్థులు ప్రోటోటైప్ ఛాలెంజ్ ద్వారా ఆలోచనలు పంచుకోవడానికి తమ కళాశాల వేదిక కావడం ఆనందగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ డైరెక్టర్ రవీంద్ర, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఐటీబీఐ ప్రిన్సిపల్ ఆఫ్ ఇన్వెస్టిగేటర్ చంద్రశేఖర్, కార్తీక పవన్, రాధిక తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

యువకుడిపై కత్తితో దాడి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : రామిరెడ్డితోటలో ఆదివారం రాత్రి ఓ యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ కాలనీకి చెందిన ఖాసిం ఓ వ్యాయామశాలలో శిక్షకుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి అతడు సమీపంలోని ఓ ఔషధ దుకాణానికి వెళుతుండగా మంగళదాస్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి మద్యం తాగి ఒక మహిళతో కలసి అటుగా వచ్చాడు. ఈ క్రమంలో ఖాసింకు ఆ వ్యక్తికి మధ్య గొడవ జరిగింది. ఆ వ్యక్తి తన జేబులోని చిన్న కత్తిని తీసి ఖాసింను పొడిచాడు. తప్పించుకోవటానికి యత్నించిన ఖాసిం కంటికి, చేతికి రక్తపు గాయాలయ్యాయి. కొత్తపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుడు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పాత గొడవల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

అలరించిన ఎస్పీ బాలు ఆణిముత్యాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీశుభాంజలి కళావేదిక అధ్యక్షుడు మేకల పురుషోత్తమ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక అమరావతి రోడ్డులోని అన్నదాన సమాజ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన 'గాన గంధర్వుడు ఎస్పీ బాలు ఆణిముత్యాలు' సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. తొలుత వెంకాయమ్మ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేకల పురుషోత్తమ ప్రసాద్, చీకటి రవికాంత్, యర్రగుంట్ల హేమమాలిని, జరీనా, పావని.. ఎస్పీ బాలు ఆలపించిన చలన చిత్రాల్లోని మధుర గీతాలను ఆలపించారు. అఖిల భరత చిరంజీవి యువత అధ్యక్షుడు మేకల రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. కళాసౌధ సంస్థ అధ్యక్షుడు బిళ్లా అశోక్, సిరిగిరి గణేష్, చిలకా సుబ్బారావులు పర్యవేక్షించారు.

మహతి స్వరసుధ సినీ సౌరభాలు: బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై ఆదివారం రాత్రి మహతి స్వరసుధ ఆధ్వర్యంలో సినీ సౌరభాలు కార్యక్రమం జరిగింది. ఆలయ పాలకమండలి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజ్యలక్ష్మి, అన్నపూర్ణ, ముకుందప్రియ, లక్ష్మి, కృష్ణ, నాగవల్లి తదితరులు భక్తి చలనచిత్ర గీతాలను ఆలపించారు. కె.మదన్‌మోహనరావు పర్యవేక్షించారు.

పేదలకు దుస్తులు, నిత్యావసరాల పంపిణీ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కొత్తపేట డి.ఎస్. కల్యాణ మండపంలో ఆదివారం డోగిపర్తి సుబ్బారావు జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు జరిగాయి. డోగిపర్తి అనంత సాంబశివరావు, శివమోహనరావు, సుబ్బారావుల ఆధ్వర్యంలో పేద వృద్ధులకు, వరద బాధితులు వంద మందికి దుస్తులు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. 20 మంది వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేశారు.



పేదలకు సాయం అందజేస్తున్న నిర్వాహకులు

ఉచితంగా వైద్య పరీక్షలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుండె జబ్బుల ముప్పులను ముందే పట్టుకునేందుకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కార్డియాలజిస్ట్ అనురాగ్ తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో అనురాగ్ మాట్లాడుతూ వ్యాధులు నివారణ పట్ల శ్రద్ధ అన్నది చిన్నతనం నుంచి ఉండాల్సిందేనన్నారు. ఆరోగ్యానికి తోడ్పడే విధానాలే గుండె ఆరోగ్యానికీ దోహదపడతాయన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన మొత్తం 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన సూచనలు సలహాలిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు ఫణి, మాధురి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న అనురాగ్

నిధులున్నా.. నిర్లక్ష్యమేనా..?



బ్రాడీపేటలోని రోడ్లన్నీ అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో దారులు దారుణంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రూ.లక్షలు వెచ్చించి రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరైనా నేటికీ పనులు చేపట్టకపోవడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ స్పందించి రోడ్లు మెరుగుపర్చాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గోరంట్ల**

(c) eenadu

RC.1574/2024-H5

O/o The Electoral Registration Officer, Krishna - Guntur Graduates'
Constituency & District Revenue Officer, Guntur.

ANNEXURE-A

PREPARATION OF ELECTORAL ROLLSFOR KRISHNA-GUNTUR GRADUATES' CONSTITUENCY OF ANDHRA PRDESH LEGISLATIVE COUNCIL

Notice under rule 31(3) of the Registration of Electors Rule,1960

(1) In pursuance of rule 31(3) of the Registration of Electors Rules, 1960 each of the Electoral Registration officers whose particulars appear in the FIRST SCHEDULE below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the 6th November 2024 (Wednesday) at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his /her name.

(2) The application may also be sent to the Assistant Electoral Registration Officers/Designated Officers whose particulars are shown in the FIRST SCHEDULE below.

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these constituencies should also submit fresh applications in the prescribed form.

Qualifications:- Every person who is a citizen of India, is ordinarily resident in the constituency and for at least 3 years before 1st November 2024 (i.e. qualifying date) been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualification is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the First Schedule below as well as on the above website link "e-Registration-Council Constituency-Form-18". The period of three years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form-18 (annexed at SECOND Schedule) must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree, diploma (Inter+diploma 3 years course) or certificate in original granted by the University or Institution concerned or any copy thereof duly self attested and duly authenticated by any of the Additional Designated officers, who is of the rank of:- (a) Tahsildar; (b) Principals of the Govt. Degree Colleges/Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges /Girls Inter Colleges; (d) Joint Block Development Officers of all Blocks (EO, PR&RD); (e) Executive Officers (Gazetted) (Panchayat Secretary-Gr.I) of Nagar Palikas /Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (f) Notary Public (subject to verification); or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of offices, in the prescribed format which is reproduced as THIRD SCHEDULE below, on the basis of entries in Government records in his custody or a copy entry in the record of the Statutory Body, corporation or public undertaking specifying the degree, diploma or certificate possessed by the claimant duly attested by the Head of the office concerned ;or

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical practitioners ,the register of Charted Accountants ,the register of Engineers maintained by Institute of Engineers etc ;or

(d) An affidavit by the claimant supported by a certificate from the Register of the University , or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom he had studied.

(e) The mark sheet in original granted by the University or Institution concerned or any copy thereof duty self attested and duty authenticated by the Additional Designated Officer provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed From 18 along with supported documents listed in Para 3 above, as per the procedure given below:-

(a) In case where the applications are sent by post to the ERO/AERO /Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree/certificate/mark sheet duly self attested and duly authenticated by the Additional Designated Officer.

(b) In cases where the applicant directly submits his application in person before the Designation Officer duly appointed for the purpose, he will produce the original degree/certificate/mark sheet before the designated officer.

(5) Any application where the above procedure is not followed will be summarily rejected by the ERO as incomplete.

(6) Application in bulk (should not be more than 10 forms) whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all staff together. One member of a family may also submit the Form 18 of other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporting documents duly self attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under Section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form-18 may be obtained from the Officers of ERO/AERO/Designated Officers. Manuscript, typewritten, Cyclostyled or privately printed forms or downloaded from the website will also be accepted.

FIRST SCHEDULE

Name of Constituency: KRISHNA- GUNTUR GRADUATES' CONSTITUENCY

Extont: Guntur, Palnadu, Bapatla (Part), Krishna, NTR & Eluru (Part) Districts

Sl. No	Particulars of the Election officers	Designation, Office Address	Contact Telephone Number	Extent of Jurisdiction
1	ERO	District Revenue Officer, Guntur, Collectorate, Guntur	9849904004	Krishna - Guntur Districts (Erstwhile)
2	AERO	Revenue Divisional Officer, Tiruvuru O/o Revenue Divisional Office, Tiruvuru	9989345777	Entire 69-Tiruvuru AC
3	AERO	Sub Collector/ Revenue Divisional Officer, Nuzvid O/o Revenue Divisional Office, Nuzvidu	9849903964	Entire Nuzvid Revenue Division
4	AERO	Executive Director, SC Services Coop. Society Ltd., Machilipatnam O/o.Executive Director, SC Services Coop. Society Ltd., Machilipatnam	9849905965	Entire71-Gannavaram AC
5	AERO	Revenue Divisional Officer, Gudivada O/o Revenue Divisional Office, Gudivada.	9849903963	Entire 72- Gudivada AC/Gudivada Division.
6	AERO	Vice Chairman, Machilipatnam Urban Development Authority (MUDA), Machilipatnam. O/o. Urban Development Authority (MUDA), Machilipatnam.	7013542585	Entire-74 Pedana AC
7	AERO	Revenue Divisional Officer, Bandar O/o Revenue Divisional Office Bandar, Collectorate Compound, Machilipatnam	9849903962	Entire Machilipa-75tnam A.C/Machilipatnam Division
8	AERO	District Civil Supply Officer, Krishna District District Civil Supply Office, Krishna District	8008301464	Entire -76 Avanigadda AC
9	AERO	District BC Welfare & Empowerment Officer, Krishna District O/o District BC Welfare & Empowerment Officer, Krishna District,Collectorate Compund, Machilipatnam	9052852666	Entire-77Pammarru(SC) AC
10	AERO	Revenue Divisional Officer, Vuyyuru O/o. Revenue Divisional Officer, Vuyyuru	9908662957	Entire 78-Penamaluru AC-Vuyyuru Division
11	AERO	Forest Settlement Officer, Vijayawada O/o.The Forest Settelment, State Guest House Compoud, behind Swarajya Maidan,Vijayawada	9908664634	Entire 79- Vijayawada West AC
12	AERO	Commissioner, Municipal Corporation, Vijayawada O/o.Commissioner, Municipal Corporation, Vijayawada	7027444666	Entire -80 Vijayawada Central AC
13	AERO	Sub Collector, Vijayawada O/o.Sub Collector, Punnama thota,MG road, Vijayawada	9849903965	Entire -81 Vijayawada East AC
14	AERO	Chief Executive Officer, Zilla Parishad, Krishna, Machilipatnam O/o.Chief Executive Officer, Zilla Parishad, Krishna, Machilipatnam	9100084629	Entire-82 Mailavaram AC
15	AERO	Revenue Divisional Officer, Nangigama O/o.Revenue Divisional Officer, Nangigama	9154970459	Entire-83 Nandigama AC
16	AERO	Project Director, DRDA, NTR District O/o.Project Director, DRDA, Gollapudi Vijayawada Rural NTR District	7981344125	Entire-84 Jaggayapet AC
17	AERO	Deputy Collector, District Vigilance Cell-II, O/o. the District Manager, APSCSC Ltd., Guntur O/o. the District Manager, APSCSC Ltd., Guntur	9951787612	Entire Pedakurapadu AC
18	AERO	Spl. Deputy Collector, Koneru Ranga Rao Committee, Collector's office, Gutur Collector's office, Gutur	9121284916	Entire 86-Tadikonda (SC) AC
19	AERO	Special Deputy Collector & District Project Manager, Disaster Management, Guntur District Collector's office, Guntur	9154693514	Entire 87-Mangalagiri AC
20	AERO	Project Director, DRDA, Guntur O/o. DRDA, Guntur	9121008008	Entire 88-Ponnur AC
21	AERO	Chief Executive Offcer, Zilla Parishad, Guntur Zilla Parishad, Guntur	9849903355	Entire Vemuru AC
22	AERO	Spl. Collector, Dr. K.L.Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet O/o. Spl.Collector, Dr. K.L.Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet	9441328968	101-Macherla AC
23	AERO	Sub Collector, Tenali O/o. Sub Collector, Tenali	9849904008	Entire 91-Tenali AC
24	AERO	Revenue Divisional Officer, Bapatla O/o. Revenue Divisional Officer, Bapatla	8712655903	Entire Bapatla Revenue Division
25	AERO	Revenue Divisional Officer, Repalle O/o. Revenue Divisional Officer, Repalle	8712655890	Entire Repalle Revenue Division
26	AERO	Revenue Divisional Officer, Guntur O/o. Revenue Divisonal Officer, Guntur	9849904006	Entire Guntur Revenue Division
27	AERO	Addl. Commissioner, Guntur Municipal Corporation, Guntur O/o. the Addl.Commissioner, Guntur Municipal Corporation, Guntur	9849908396	94-Guntur West AC
28	AERO	Commissioner, Guntur Municipal Corporation, Guntur O/o.the Commissioner, Guntur Municipal Corporation, Guntur	9849908363	95-Guntur East AC
29	AERO	P.A. to Special Collector, O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet	9652344669	96-Chilakaluripet AC
30	AERO	Revenue Divisional Officer, Narsaraoet O/o Revenue Divisional Oficer, Narsaraopet	9849150077	Entire Narsaraopet Revenue Division
31	AERO	Revenue Divisional Officer, Sattenapalli O/o Revenue Divisional Officer, Sattenapalli	9154959294	Entire Sattenapalli Revenue Division
32	AERO	Special Deputy Collector, O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet O/o the Special Collector, Dr.K.L. Rao Sagar (Pulichintala) Project, Palnadu, Narasaraopet	8500408235	99-Vinukonda AC
33	AERO	Revenue Divisional Officer, Gurajala O/o Revenue Divisional Officer, Gurajala	9849904015	Entire Gurajala Revenue Division
34	AERO	Tahsildar, Vissannapeta, NTR District O/o Tahsildar Office, Vissannapeta	9908664620	Entire Vissannapeta Mandal
35	AERO	Tahsildar, Gmpalagudem, NTR District O/o Tahsildar Office, Gampalagudem	9908664628	Entire Gampalagudem Mandal
36	AERO	Tahsildar, Tiruvuru, NTR District O/o Tahsildar Office, Tiruvuru	9849903970	Entire Tiruvuru Mandal
37	AERO	Tahsildar, A.Konduru, NTR Distrit O/o Tahsildar Office, A.Konduru	9908664627	Entire A.Konduru Mandal
38	AERO	Commissioner, Nagar Panchayat, Tiruvuru, NTR District O/o.Commissioner, Nagar Panchayat, Tiruvuru, NTR District	8331015272	Entire Tiruvuru Nagara Panchayat
39	AERO	Tahsildar, Agiripalli, Eluru District O/o.Tahsildar, Agiripalli, Eluru District	9908664624	Entiro Agiripalli,Mandal
40	AERO	Tahsildar, Chatrai, Eluru District O/o.Tahsildar, Chatrai, Eluru District	9908664621	Entiro Chatrai, Mandal
